జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php



చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523



సంపుటి 15 సంచిక 42 విశాఖపట్నం బుధవారం 27 అక్టోబరు 2021 8 పేజీలు వెల : 5.00


# రైతుల ఖాతాల్లోకి రూ.2,190 కోట్లు

## మూడు పథకాల కింద రైతుల ఖాతాలకు నగదు జమ చేసిన సీఎం జగన్



అమరావతి,అక్టోబరు 26 ప్రజాపాలన ప్రతినిధి: వైఎస్సార్ రైతుభరోసా, వైఎస్సార్ సున్నావడ్డీ, వైఎస్సార్ యంత్ర సేవాపథకం.. ఈ మూడు పథకాలకు సంబంధించి రూ.2,190 కోట్లను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మంగళవారం తన క్యాంప్ కార్యాలయంలో కంప్యూటర్ బటన్ నొక్కి నేరుగా రైతులు, రైతు గ్రూపుల ఖాతాల్లో జమ చేశారు. విత్తు నుంచి విక్రయం వరకు రైతు సంక్షేమమే లక్ష్యంగా పెట్టుకున్న సీఎం వైఎస్ జగన్ మరింత భరోసా కల్పిస్తున్నారు. పంటల సాగు కోసం వైఎస్సార్ రైతుభరోసా పెట్టుబడి సాయం అందిస్తున్న ప్రభుత్వం ఇంకా అవసరమై తీసుకున్న రూ.లక్షలోపు రుణాలను సకాలంలో చెల్లించిన రైతులకు వైఎస్సార్ సున్నావడ్డీ పథకం అమలు చేస్తోంది. సాగు ఖర్చు తగ్గించేందుకు అవసరమైన యంత్రపరికరాలను వైఎస్సార్ యంత్ర సేవాపథకం కింద అందుబాటులోకి తీసుకొచ్చింది. ఇందుకోసం 40 శాతం సొమ్మును సబ్సిడీగా ఇస్తోంది. వైఎస్సార్ రైతు భరోసా, వైఎస్సార్ సున్నా వడ్డీ నగదు జమ కార్యక్రమంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ మరో మంచి కార్యక్రమానికి ఈరోజు శ్రీకారం చుట్టామని అన్నారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను వందశాతం అమలు చేస్తున్నామన్నారు. మాది రైతు పక్షపాత ప్రభుత్వం. మూడో సంవత్సరం రెండో విడత నిధులు విడుదల చేస్తున్నాం. రైతు భరోసా కింద ఇప్పటివరకు రూ.18,777 కోట్లు విడుదల చేశామని" సీఎం పేర్కొన్నారు.

"గత ప్రభుత్వం ఎగ్గొట్టిన రాయితీ బకాయిలు రూ.1,180 కోట్లు ఈ ప్రభుత్వం చెల్లించింది. కరువుసీమలో కూడా నేడు పుష్కలంగా సాగునీరు అందుతోంది. కరోనా సవాల్ విసిరినా కూడా ప్రభుత్వం వెనక్కి తగ్గలేదు. ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా కూడా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం. రూ.2,134 కోట్ల వ్యయంతో యంత్రసేవా కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నాం. 29 నెలల పాలనలో అనేక మార్పులు తీసుకొచ్చాం. వ్యవసాయ సలహా మండళ్లు ఏర్పాటు చేశాం. ఈ-క్రాపింగ్ నవోదు ద్వారా వ్యవసాయ పథకాలు అమలు చేస్తున్నామని" సీఎం అన్నారు.

50.37 లక్షల మంది రైతులకు

**వైఎస్సార్ రైతుభరోసా**

ఖరీఫ్ కోతలు, రబీ సాగుకు సన్నద్ధమవుతున్న అన్నదాతలకు వైఎస్సార్ రైతుభరోసా–పీఎం కిసాన్ కింద రెండోవిడత పెట్టుబడి సాయంగా 50.37 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.2,052 (మిగతా 2లో..)

## ఏపీ ప్రభుత్వం కీలక ఉత్తర్వులు

**కోవిడ్ మృతుల కుటుంబాలకు రూ.50 వేల పరిహారం.. ఉత్తర్వులు జారీ చేసిన వైద్య ఆరోగ్య శాఖ**

విజయవాడ,అక్టోబరు 26 ప్రజాపాలన ప్రతినిధి: కోవిడ్ మృతుల కుటుంబాలకు రూ.50 వేల పరిహారం చెల్లింపుపై ఏపీ వైద్య ఆరోగ్య శాఖ ఉత్తర్వులను జారీ చేసింది. విపత్తు నిర్వహణ నిధి నుంచి చెల్లించాలని కలెక్టర్లను ఆదేశించింది. డీఆర్వో నేతృత్వం లో ప్రత్యేక సెల్ ఏర్పాటు ద్వారా బాధిత కుటుంబాలకు రెండు వారాల్లో చెల్లించాలని ఆదేశాలు జారీ చేసింది. కుటుంబ సభ్యుల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని ప్రభుత్వం సూచించింది.

## పోలీసు వ్యవస్థపై రాజకీయ.. విమర్శలు చేయడం తగదు

### డీజీపీ గౌతమ్ సవాంగ్



రాజమండ్రి(తూర్పుగోదావరి),అక్టోబరు 26 ప్రజాపాలన ప్రతినిధి: పోలీసు వ్యవస్థపై రాజకీయ విమర్శలు చేయడం తగదని ఆంధ్రప్రదేశ్ డీజీపీ గౌతమ్ సవాంగ్ అన్నారు. పోలీసు ఉన్నతాధికారుల ఆధ్వర్యంలో రాజమండ్రిలో మాదక ద్రవ్యాల నియంత్రణపై సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా గౌతమ్ సవాంగ్ మాట్లాడుతూ.. ఏపీలో మాదక ద్రవ్యాల నియంత్రణపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతుందని స్పష్టం చేశారు. అదే విధంగా.. గంజాయి సాగు, రవాణాను అరికట్టేందుకు ఎన్ఐఏ సహకారం కూడా తీసుకుంటామని డీజీపీ గౌతమ్ సవాంగ్ అన్నారు.

## లఖింపూర్ సాక్షులకు భద్రత కల్పించండి: సుప్రీంకోర్టు




న్యూఢిల్లీ,అక్టోబరు 26 ప్రజాపాలన ప్రతినిధి: అక్టోబర్ 3న రైతులపై వాహనాలు నడిపి నలుగురు రైతుల మృతికి కారణమైన లఖింపూర్ కేరి ఘటన కేసులో సాక్షులకు భద్రత కల్పించాలని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు మంగళవారనాడు ఆదేశించింది. శ్యామ్ సుందర్, పాత్రికేయుడు రమన్ కశ్యప్ మృతికి సంబంధించి స్థాయీ నివేదకను కూడా తమకు సమర్పించాలని అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది. తదుపరి విచారణను నవంబర్ 8వ తేదీకి వాయిదా వేసింది.లఖింపూర్ కేసులో 30 మంది నుంచి 164 స్టేట్‌మెంట్లు రికార్డు చేశామని, వారిలో 23 మంది ప్రత్యక సాక్షులని మంగళవారంనాడు కేసు విచారణ సందర్భంగా ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం కోర్టుకు తెలిపింది. దీనిపై అత్యున్నత న్యాయస్థానం స్పందిస్తూ, ఘటన వీడియోలకు సంబంధించిన నివేదిక ప్రక్రియను ఫోరెన్సిక్ ల్యాబ్‌లు వేగవంతం చేయాలని ఆదేశించింది. అలాగే, సాక్షుల రికార్డును కూడా వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఘటన సమయంలో 4 నుంచి 5 వేల మంది స్థానికులు ఉన్నప్పుడు, ఘటన అనంతరం కూడా వీరిలో ఎక్కువ మంది ఆందోళనకు దిగినప్పుడు, వారిని గుర్తుపట్టడం పెద్ద సమస్య కాదని కోర్టు పేర్కొంది. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం తరపున కోర్టు ముందు హాజరైన సీనియర్ అడ్వకేట్ హరీష్ సాల్వే తన వాదన వినిపించారు. మొత్తం 68 మంది సాక్షులలో 30 మంది సాక్షుల స్టేట్‌మెంట్లు ఇంతవరకూ రికార్డు చేశామని ఆయన కోర్టుకు తెలిపారు.

# ఢిల్లీలో చంద్రబాబుకు షాక్..

**అపాయింట్‌మెంట్ ఇవ్వని మోదీ, షా**

**చంద్రబాబును పట్టించుకోని కేంద్ర పెద్దలు, జాతీయ మీడియా**



న్యూఢిల్లీ, అక్టోబరు 26 ప్రజాపాలన ప్రతినిధి: ఢిల్లీలో గత్తర లేపుతానంటూ వెల్లిన చంద్రబాబు నాయుడుకి భారీ షాక్ తగిలింది. చంద్రబాబు ఢిల్లీ టూర్ అట్టర్ ప్లాఫ్ అయ్యింది. టీడీపీ అధ్యక్షుడిని కేంద్ర పెద్దలు, జాతీయ మీడియా పట్టించుకోలేదని సమాచారం. రెండు రోజులుగా ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా అపాయింట్‌మెంట్ కోసం పడిగాపులుగాస్తున్నప్పటికి చంద్రబాబుకు చుక్కెదురైనట్లు తెలిసింది. కశ్మీర్ పర్యటన ముగించుకుని అమిత్ షా ఢిల్లీకి వచ్చినప్పటికి.. చంద్రబాబుకు అపాయింట్‌మెంట్ ఇవ్వలేదట. పార్టీ పరిస్థితి దయనీయంగా మారడంతో బీజేపీ అండ కోసం ప్రయత్నాలు చేస్తున్నారు చంద్రబాబు. కానీ గతంలో అమిత్ షా కుటుంబంతో తిరుమలకు వస్తే.. ఆయన కాన్వాయ్‌పై చంద్రబాబు రాళ్లు వేయించిన ఘటనను బీజేపీ మరచిపోలేదు. అంతేకాక నరేంద్ర మోదీని ఉగ్రవాది అని సంభోదించడాన్ని కూడా కాషాయ నేతలు ఈ సందర్భంగా (మిగతా 2లో..)

## బద్వేల్‌లో ప్రజలు ఏకపక్ష తీర్పు ఇస్తారు: ఆదిములపు సురేష్



కడప, అక్టోబరు 26 ప్రజాపాలన ప్రతినిధి: : "వైఎస్సార్‌సీపీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, సీఎం జగన్ భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు బద్వేల్ ఉప ఎన్నికను వేదికగా చేసుకుంటున్నాం. బద్వేల్ ఉపఎన్నికలో ప్రలు ఏకపక్ష తీర్పు ఇస్తారు" అన్నారు మంత్రి ఆదిమూలపు సురేష్. వైఎస్సార్ జిల్లాలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. "బీజేపీ నేతలు అవాకులు, చవాకులు పేలుతున్నారు. దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారు" అని మండిపడ్డారు. "బీజేపీ ప్రభుత్వం విభజన చట్టంలో హామీలు అమలు చేసే అవకాశం ఉన్నా చేయడం లేదు. బీజేపీ పరిధిలో లేని హామీలు ఇస్తున్నారు. బద్వేల్‌లో బీజేపీ డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేస్తుందట. రాజ్యాంగం ప్రకారం పూర్తిగా స్వేచ్ఛగా ఎన్నికలు జరుగుతాయి. బద్వేలు ఉప ఎన్నికలో ప్రజలు ఏకపక్ష తీర్పు ఇస్తారు" అని మంత్రి సురేష్ ధీమా వ్యక్తం చేశారు.

**స్థానిక బీజేపీ నేతలు చెప్పినా రాజీనామా చేస్తా: గడికోట**

"నేను ఇసుక వ్యాపారం చేస్తున్నానని సోము వీర్రాజు అంటున్నారు. ఈ ఆరోపణలు నిజమని స్థానిక బీజేపీ నేతలు చెప్పినా రాజీనామా చేస్తా. సోము వీర్రాజు అందుకు సిద్ధమా" అని ప్రశ్నించారు చీఫ్ విప్ గడికోట శ్రీకాంత్ రెడ్డి. వైఎస్సార్ జిల్లాలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో శ్రీకాంత్ రెడ్డి మాట్లాడారు. "విభజన చట్టంలో స్పెషల్ స్టేటస్, పోర్టు వంటి హామీలు అమలు చేస్తే మద్దతు ఇస్తామన్నాం. సోము వీర్రాజు వ్యక్తిగతంగా మాట్లాడుతున్నారు. బీజేపీ విభజన హామీలు అమలు చేయలేదని అర్థమైంది" అన్నారు.


bahujan bazaar
బహుజన్ బజార్
www.bahujanbazaar.in
bahujan bazaar



మిత్రులందరికీ జై భీం,

మన పోరాట యోధురాలు ఝల్‌కరీ భాయీ చరిత్రను వక్రీకరించి ఝాన్సీలక్ష్మి భాయి చరిత్రను మన చేత ప్రచారం చేయించిన విషయం మీకు తెలుసు దీనికీ కారణం మన రచయితలను మనం ప్రోత్సహించకపోవడం. అదేవిధంగా మన రచనలు ప్రతి ఊరులో అందుబాటులో లేకపోవడం వల్ల మన బహుజన వాధం వెనుకబడుతున్న విషయం కూడా మన అందరికి తెలుసు

అందువల్ల బహుజన రచనలను అన్నింటిని మీరు అర్డరు చేసిన వెంటనే మీకు అందించే విధంగా చేద్దాం. బహుజన రచయితలను ఆర్థికంగా బలోపేతం చేయడం వల్ల మన చరిత్రలను వెలికితీసే విధంగా చేద్దాం. పుస్తకాలను కొనండి, చదవండి, హాస్టల్ పిల్లలకు బహుమానం ఇవ్వండి.

లాభాలు

- అన్ని ప్రాంతాలు తిరుగకుండా ఇంటినుండే కొరుకున్న పుస్తకాన్ని ఇంటివద్దకు తెప్పించుకోవడం సులువవుతుంది. తద్వారా సమయం డబ్బు ఆదా అవుతుంది.
- మనవాళ్ళ బహుజన చరిత్ర తెలుసుకోవడం బహుజనాభివృద్ధికి, సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక రంగాలల్లో తగిన విధంగా అవగాహనకు అవకాశం ఉంటుంది.
- బహుజనులకు సంబంధించిన రచయితలు ఎవరెవరు ఎక్కడ ఉన్నారు ఏమేమి రచయినలు చేసారో సులభంగా ఒకేచోట తెలుస్తుంది.
- బహుజన రచయితలు ఆర్థికంగా బలపడటం వల్ల పరిశోధనాత్మకత అభివృద్ధి (Research and Development) సాధ్యం అవుతుంది.

ఉచితం: రూ. 1000/- తో సభ్యత్వం తీసుకున్నవారికి సంవత్సర కాలములో పుస్తకాల రవాణా ఖర్చులు ఉచితం.
రూ. 500/-లకు పైన కొనగోలు చేసే పుస్తకాలపై కూడా రవాణా ఖర్చులు ఉచితం.

ప్రతి యొక్క బహుజనుడు కనీసం ఒక పుస్తకాన్ని కొని హాస్టల్ పిల్లలకు ఉచితంగా ఇచ్చి బహుజనాభివృద్ధి తోడ్పడండి.

జై భీం, జై పూలే, జై బహుజన

డాక్టర్ కె. శివ భాగ్యారావు బహుజన IRS-VRS
ఛైర్మన్, స్నేహ గ్రూప్స్

## ఢిల్లీలో చంద్రబాబుకు షాక్..

(మొదటి పేజీ తరువాయి)

గుర్తు చేసుకుంటున్నారు. రెండున్నరేళ్లయినా చంద్రబాబు కుట్రను బీజేపీ పెద్దలు మర్చిపోలేదు. ఇప్పుడు చంద్రబాబు కల్లబొల్లి కబుర్లను బీజేపీ, జాతీయ మీడియా పట్టించుకోవడం లేదని తెలిసింది. ఏపీ డ్రగ్స్‌కు అడ్డాగా మారుతోందని రాష్ట్ర ప్రతిష్టను మసకబార్చే ప్రయత్నం చేస్తున్నారు చంద్రబాబు. ఢిల్లీలో ఉన్న చంద్రబాబును కలవాలని టీడీపీ నేతలు జాతీయ మీడియాకు పదే పదే ఫోన్లు చేస్తున్నారట. అయినప్పటికి వారు బాబును పెద్దగా పట్టించుకోవడం లేదని సమాచారం. ఇటు కేంద్ర పెద్దల అపాయింట్‌మెంట్ దొరక్క, అటు జాతీయ మీడియా పట్టించుకోకపోవడంతో చంద్రబాబు వెనుదిరిగారు. ఆర్టికల్ 356 అంటూ హడావిడి చేద్దామనుకున్న చంద్రబాబు వ్యూహం తుస్సుమనడమే కాక జాతీయ స్థాయిలోనూ ఆయన ప్రతిష్ట ఎంతలా దిగజారిందో మరోసారి బహిర్గతం అయ్యింది.

## వివాదాస్పదంగా మారిన కమిషనర్ల బదిలీ

ప్రకాశం: జిల్లాలోని కనిగిరిలో కమిషనర్ల బదిలీ వ్యవహారం వివాదాస్పదంగా మారింది. బదిలీపై కనిగిరి కార్యాలయానికి నూతన కమిషనర్ డీటీవీ కృష్ణారావు వచ్చారు. అయితే గ్రేస్ పీరియడ్ ఇంకా ఉన్నందున రిలీవ్ కాలేదని ప్రస్తుత కమిషనర్ చెబుతున్నారు. ఇద్దరు కమిషనర్లు ఆఫీస్‌లోనే ఉండడంతో సిబ్బంది అయోమయంలో పడ్డారు.

# చలపతి, విజయవర్ధన రావుల విడుదలకై విజ్ఞప్తి

విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి అక్టోబర్ 26:చిలకలూరిపేట లో బస్సు దహనం కేసులో జీవిత ఖైదు విధించబడ్డ చలపతి,విజయవర్ధన రావులను విడుదల చేయాలని కోరుతు యస్సీ కమీషన్ ఛైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ కి జీవిత ఖైదీల విడుదల సాధన సమితి సభ్యులు రంగారఖల భరద్వాజ,దుర్గం సుబ్బారావు వినతి పత్రాన్ని అందచేశారు. 1993 మార్చి 8 వ తేదీన గుంటూరు జిల్లా చిలకలూరిపేట సమీపంలో ఒక ఆర్టీసీ బస్సు దహనం చేసిన కేసులో చలపతి విజయవర్ధనరావులను పోలీసులు అరెస్టు చేశారు.కోర్టు వీరికి ఉరి శిక్ష విధించింది. నిందితులు పై కోర్టులకు అప్పీలు చేసుకున్నారు.



అయితే పై కోర్టులు కూడా క్రింది కోర్టు తీర్పునే నిర్ధారించాయి. ఉరి శిక్ష ఖరారు అయిన సందర్భంలో జ్ఞాన పఠ అవార్డు గ్రహీత మహాశ్వేతాదేవి తదితర మేధావులు క్షమాభిక్ష పెట్టమని రాష్ట్రపతిని అభ్యర్ధించారు. వీరి అభ్యర్ధనను మన్నించిన అప్పటి రాష్ట్రపతి కె.ఆర్ నారాయణన్ క్షమాభిక్ష ప్రసాదిస్తూ ఉరిశిక్షను జీవిత ఖైదుగా మార్చారు. ఆనాటి నుంచీ చలపతి విజయవర్ధనరావులు జైల్లోనే మగ్గుతున్నారు. దాదాపు 29 సంవత్సరాల కఠిన శిక్ష అనుభవించి పశ్చాత్తాపం తో కుమిలిపోతున్నారు. అనుకోని పరిస్థితుల్లో... జరిగిన ఘటనలో దాదాపు ఇరవై ముగ్గురు ప్రయాణీకుల ప్రాణాలు పోవడం తమను ప్రతిరోజూ కలచివేస్తూనే ఉంటుందని చలపతిరావు అనేక సార్లు చెప్పి ఉన్నాడు. అనుకోని పరిస్థితుల్లో జరిగిన ఈ తప్పును దయతో మన్నించి తమను విడుదల చేయాలని అనేక సార్లు ప్రభుత్వాలను వేడుకున్నారు.

ఉరిశిక్ష నుంచీ జీవిత ఖైదుగా మారిన ఖైదీలు విడుదలకు అనర్హులు అని ప్రభుతాలు జారీ చేస్తున్న ప్రతి జీవోలోనూ ఓ కండీషన్ ఉ ఒడడంతో వీరి విడుదల సాధ్యం కావడం లేదు.మరణశిక్ష నుంచి జీవిత ఖైదుకు మారినవారు విడుదల కు అనర్హులు అనేది ఆ కండిషన్.ఆ క్లాజ్ తొలగించి...దళితులైన వీరిద్దరినీ విడుదల చేసి నిరాధారంగా బతుకుతున్న వారి కుటుంబాలకు ఆసరా కల్పించాలని...మానవతా దృకృథంతో ఆ ఇద్దరినీ విడుదల చేయమని కోరుతూ నేడు జీవిత ఖైదీల విడుదల సాధన సమితి సభ్యులు రంగావఝల భరద్వాజ, దుర్గం సుబ్బారావులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్ మారుముడి విక్టర్ ప్రసాద్ ని కలిసి వెంవెరాండం ఇచ్చారు. పశ్చాత్తాపంతో దాదాపు మూడు దశాబ్దాలుగా జైల్లో కుమిలిపోతూ జీవిస్తున్న ఈ ఇద్దరినీ కనికరించి విడుదల చేయవలసినదిగా ఆ విజ్ఞాపన పత్రంలో కోరినట్లు వారు మీడియాకు తెలిపారు.

## అల్లుడి దగ్గర అత్త నివాసం ఉంటే ఆమెకు కూడా నష్టపరిహారం


న్యూ ఢిల్లీ అక్టోబర్ 26 :మాములుగా ఏదైనా ప్రమాదంలో వ్యక్తి చనిపోతే అతని భార్య లేదా పిల్లలకు లేదా తల్లిదండ్రులకు పరిహారం పొందే హక్కు వుంటుంది. అయితే అల్లుడి దగ్గర అత్త నివాసం ఉంటే మాత్రం ఆమెకు కూడా నష్టపరిహారం పొందేందుకు అర్హురాలేనని దేశ అత్యున్నత న్యాయస్థానం తీర్పు ఇచ్చింది. అల్లుడి ఇంట్లో నివసిస్తున్న అత్త కూడా అతనికి చట్టబద్ధ ప్రతినిధి అవుతుందని సుప్రీంకోర్టు వెల్లడించింది. మోటారు వాహనాల చట్టం కింద పరిహారం పొందేందుకు ఆమె కూడా అర్హురాలే అవుతుందని తేల్చి చెప్పింది.కేసు వివరాల్లోకి వెళ్తే.. కేరళకు చెందిన ఓ వ్యక్తి 2011లో రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయాడు. దీనితో ఆయన కుటుంబానికి రూ. 7450971 పరిహారం చెల్లించాలని మోటార్ యాక్సిడెంట్ క్లెయిమ్స్ ట్రైబ్యునల్ ఆదేశించింది. ఈ తీర్పును సవాలు చేస్తూ బీమా కంపెనీ హైకోర్టును ఆశ్రయించింది. దీంతో కోర్టు ఆ పరిహారాన్ని రూ. 4839728కి తగ్గించింది. అత్తను చట్టబద్ధ ప్రతినిధిగా పరిగణించలేమని స్పష్టం చేసింది. దీంతో బాధితుడి భార్య సుప్రీంకోర్టును ఆశ్రయించింది. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వ్యక్తి అసిస్టెంట్ ప్రొఫెసర్గా పనిచేస్తూ నెలకు రూ. 83831 వేతనం తీసుకుంటున్న విషయాన్ని సుప్రీంకోర్టు పరిగణనలోకి తీసుకుంది.అతడు 52 ఏళ్లకే మరణించడంతో కుటుంబం తీవ్రంగా నష్టపోయిందని కాబట్టి కుటుకబ సభ్యులకు రూ. 8581815 పరిహారంగా చెల్లించాలని ఆదేశించింది. అల్లుడిపై ఆధారపడి అతని ఇంట్లోనే ఉంటున్న అత్త కూడా పరిహారం పొందేందుకు అర్హురాలేనని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. అల్లుడు కుమార్తె వద్ద అత్త నివసించడం భారత సమాజంలో అసాధారణ విషయమేమీ కాదని వృద్ధాప్యంలో పోషణ కోసం అల్లుడిపైనా ఆధారపడుతుంటారని పేర్కొంది. అతడు మరణించినప్పుడు ఆమె తప్పకుండా ఇబ్బందులు పడుతుందని తెలిపింది. కాబట్టి పరిహారం పొందేందుకు మోటారు వాహనాల చట్టంలోని సెక్షన్ 166 ప్రకారం అల్లుడికి ఆమె చట్టబద్ధ ప్రతినిధి అవుతుందని స్పష్టం చేస్తూ కేరళ హైకోర్టు ఇచ్చిన తీర్పును కొట్టివేసింది. తీర్పు వెలువరించిన తేదీ నుంచి పరిహారం చెల్లించే తేదీ వరకు పైన పేర్కొన్న మొత్తానికి 7.5 శాతం వడ్డీ కూడా చెల్లించాలని ఆదేశాల్లో పేర్కొంది. ఈ తీర్పు అల్లుడిపైన ఆధారపడ్డ అత్తలకు ఉపశమనంగా భావించాలి.

## 'కావాలంటే ఏపీలో పార్టీ పెట్టుకోవచ్చు మాకెలాంటి అభ్యంతరాలు లేవు

**కెసిఆర్ వ్యాఖ్యలపై ఏపీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్**

అమరావతి అక్టోబర్ 26 :ఈ నెల 25 న నిర్వహించిన 20 ఏళ్ల పార్టీ ప్లీనరీ సందర్భంగా ఏపీలో టీఆర్ఎస్ పార్టీని పెట్టాలని ఏపీ ప్రజల నుంచి పెద్ద ఎత్తున వినతులు వస్తున్నాయని.. పార్టీ పెడితే చాలు.. గెలిపిస్తామన్న విన్నపాలు వస్తున్నట్లుముఖ్యమంత్రి కెసిఆర్ వెల్లడించారు. ఏపీలో కరెంటు కోతులు ఉన్నాయి. తెలంగాణలో సంక్షేమ పథకాలు బాగా అమలవుతున్నాయి.. ఏపీలోనూ టీఆర్ఎస్ పార్టీ రావాలని అక్కడి ప్రజలు కోరుకుంటున్నారన్నారు. ఈ వ్యాఖ్యలపై ఏపీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ స్పందించారు. కేసీఆర్ చెప్పినట్లుగా.. ఏపీలో కరెంటు కోతలు లేవని.. బొగ్గు సమస్య ఏపీకి మాత్రమే పరిమితం కాలేదని. దేశ వ్యాప్తంగా ఈ సమస్య ఉందన్నారు. తెలంగాణతో పోలిస్తే.. ఏపీలోనే సంక్షేమ పథకాలు ఎక్కువగా అమలవుతున్నాయన్నారు. ఉప ఎన్నికల స్టంట్ లో భాగంగానే తెలంగాణ సీఎం కేసీఆర్ అలా ప్లీనరీలో మాట్లాడి ఉండొచ్చన్న అభిప్రాయాన్ని మంత్రి అనిల్ వ్యక్తం చేశారు. తెలంగాణలో అమల్లో ఉన్న పథకాల కంటే కూడా ఏపీలోనే ఎక్కువ పథకాలు అమల్లో ఉన్నాయని చెప్పారు.ఇటీవల కాలంలో సీఎం కేసీఆర్ నోటి నుంచి అదే పనిగా ప్రస్తావిస్తున్న దళితబంధు పథకం మీదా మంత్రి అనిల్ మాట్లాడారు. దళితబంధు పథకాన్ని తెలంగాణలో ఇప్పటివరకు ఒకే ఒక్క నియోజకవర్గంలో అమలు చేశారని.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయలేదన్నారు. ఏపీలో తమ పార్టీని ఏర్పాటు చేయాలన్న కేసీఆర్ మాటకు స్పందిస్తూ.. 'కావాలంటే ఏపీలో పార్టీ పెట్టుకోవచ్చు. పార్టీ పెట్టుకోవటాన్ని స్వాగతిస్తున్నాం. మాకెలాంటి అభ్యంతరాలు లేవన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రికి ఏపీలో ఎంత మంది స్నేహితులు.. అభిమానులు... చుట్టాలు ఉన్నారో తెలీదు. వారికి సంబంధించిన వివరాల్ని ఆయన వెల్లడించింది లేదు. అంత మంది ఏపీలో ఉన్నప్పుడు.. వారి ఇళ్లల్లో జరిగే ఈవెంట్లకు సీఎం కసీఆర్ తరచూ ఎందుకు వెళ్లరు? అన్నది మరో డౌట్. ఏది ఏమైనా.. సీఎం కేసీఆర్ కు ఏపీలో ఉన్న ఇమేజ్ అంతా ఇంతా కాదన్న సంగతి తెలిసిందే. అదెంత నిజమన్నది పక్కన పెడితే.. ఆయన మాత్రం ఎప్పటికప్పుడు ఆ విషయాన్ని చెప్పుకుంటూ.. ఏపీకి చెందిన వారు తనకు ఫోన్ చేసి మాట్లాడారని చెబుతుంటారు.. మొత్తానికి తెలంగాణ సీఎం కేసీఆర్ వ్యాఖ్యలకు సూటిగా కౌంటర్ ఇచ్చింది మాత్రం మంత్రి అనిల్ ఒక్కరే కావటం గమనార్హం.

# భూమన కు చివరి చాన్సేనా..?



తిరుపతి, అక్టోబరు 26, :ఇప్పుడు మంత్రి వర్గ సమావేశంలో ఎవరికి పదవి దక్కుతుందా? అన్న టెన్షన్ ఒకవైపు ఉండగా, మరోవైపు ఈసారి ఎన్నికల్లో టిక్కెట్లు గల్లంతయ్యే వారిపై కూడా చర్చ జరుగుతోంది. అందులో భూమన కరుణాకర్ రెడ్డి ఒకరు. ఈసారి భూమన ను పక్కన పెట్టే అవకాశాలు స్పష్టంగా కన్పిస్తున్నాయి. ప్రస్తుతం జరుగుతున్న రాజకీయ పరిణామాలు ఆయన సీటుకు ఎసరు పెట్టేలా కన్పిస్తున్నాయి. అయితే గత ఎన్నికల్లోనే ఇవే తన చివరి ఎన్నికలు అని భూమన ఎప్పుడో చెప్పారు.అయితే భూమన కరుణాకర్ రెడ్డి తన వారసుడిని ఈసారి ఎన్నికల్లో పోటీ చేయాలని భావించారు. కానీ జగన్ మాత్రం ఇందుకు నో చెప్పినట్లు తెలిసింది. ఇందుకు తిరుపతిలో ఉన్న ప్రత్యేక కారణాలేనని చెబుతున్నారు. ఏపీలో కాపు, కమ్మ ఈక్వేషన్లతో టీడీపీ, జనసేన ఎన్నికల బరిలోకి దిగే అవకాశముంది. అందుకే తిరుపతి నియోజకవర్గంలో కాపు సామాజికవర్గం నేతనే ఈసారి ఎన్నికల బరిలోకి జగన్ దించే అవకాశాలున్నాయి. ఈ విషయాన్ని ఇప్పటికే భూమన కరుణాకర్ రెడ్డికి స్పషం చేసినట్లు తెలిసింది. తిరుపతిలో బలిజ సామాజికవర్గం ఓటర్లు ఎక్కువగా ఉన్నారు. అక్కడ వారే గెలుపోటములను నిర్ణయిస్తారు. మెగాస్టార్ చిరంజీవి, చదలవాడ కృష్ణమూర్తి, వెంకటరమణ, సుగుణ వీరంతా తిరుపతి నుంచి గెలిచిన కాపు సామాజికవర్గం చెందిన వారే. భూమన కరుణాకరెడ్డి, ఎన్టీ రామారావు వంటి వారు కూడా ఇక్కడ నుంచి గెలిచారుఅయితే ఈసారి టీడీపీ, జనసేన కలుస్తుండటంతో ఇక్కడ కాపు సామాజికవర్గానికి చెందని అభ్యర్థి అయితే బాగుంటుందని జగన్ డిసైడ్ అయ్యారు. గత ఎన్నికల్లోనూ టీడీపీ అభ్యర్థి పై భూమన కరుణాకర్ రెడ్డి 700 ఓట్ల తేడాతో మాత్రమే గెలిచారు. అందుకే ఈసారి ఆ రిస్క్ తీసుకోదలచుకోలేదంటున్నారు. భూమన కరుణాకర్ రెడ్డికి ఎమ్మెల్సీ పదవి ఇచ్చి కాపు సామాజికవర్గానికి చెందిన వారికే తిరుపతి టిక్కెట్ ను ఈసారి ఖరారు చేయనున్నారు.

# రైతుల ఖాతాల్లోకి రూ.2,190 కోట్లు

(మొదటి పేజీ తరువాయి)



కోట్లను జమచేయనున్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభానికి ముందు తొలివిడతలో దాదాపు 50 లక్షల మంది రైతులకు రూ.7,500 చొప్పున రూ.3,811.96 కోట్లు జమచేసిన రాష్ట్ర ప్రభుత్వం తాజాగా కౌలుదారులు, అటవీ భూములు సాగుచేస్తున్న రైతులతో సహా 50.37 లక్షల మందికి రెండోవిడత సాయం అందిస్తోంది. వైఎస్సార్ రైతు భరోసా–పీఎం కిసాన్ కింద 2019 నుంచి ఏటా మూడువిడతల్లో రూ.13,500 పెట్టుబడి సాయం అందిస్తున్నారు. దీన్లో రూ.7500 మే నెలలోను, రూ.4 వేలు అక్టోబర్‌లోను, మిగిలిన రూ.2 వేలు జనవరిలోను



జమ చేస్తున్నారు. భూమిలేని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన కౌలుదారులతోపాటు దేవదాయ, అటవీభూముల సాగుదారులతోపాటు కేంద్రపాలిత ప్రాంతమైన యానాం ప్రాంత రైతులకు రూ.13,500 చొప్పున రాష్ట్ర ప్రభుత్వమే భరోసా కల్పిస్తోంది.

### ఏటా పెరుగుతున్న లబ్ధిదారులు

2019–20లో 45.23 లక్షల మంది కుటుంబాలకు రూ.6,162.45 కోట్ల ఆర్థిక సహాయం అందజేసిన రాష్ట్ర ప్రభుత్వం 2020–21లో 49.40 లక్షల మంది రైతులకు రూ. 6,750.67 కోట్లు అందజేసింది. అటవీభూమి సాగుచేస్తున్న వారితోపాటు కౌలుదారులు కలిపి తొలి ఏడాది 1,58,123 మంది, రెండో ఏడాది 1,54,171 మంది లబ్ధిపొందారు. 2021–22 సంవత్సరానికి సంబంధించి తొలివిడతగా మే 13న రూ.3,8 11.96 కోట్ల సాయమందించిన ప్రభుత్వం రెండోవిడతగా నేడు 50.37 లక్షల మంది రైతులకు రూ.2052 కోట్లు అందిస్తోంది.

### భూమిలేని 1.50 లక్షల మందికి భరోసా

ఈ ఏడాది లబ్ధిపొందుతున్న రైతు కుటుంబాల్లో 48,86,361 మంది భూ యజమానులు కాగా, అటవీభూములు సాగుచేస్తున్న వారు 82,251 మందితోపాటు భూమి లేని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వాస్తవ సాగు(కౌలు)దారులు 68,737 మంది లబ్ధిపొందుతున్నారు. మూడేళ్లుగా లబ్ధి పొందుతున్న వారిసంఖ్య పెరుగుతూ వస్తోంది. ప్రస్తుతం ఇస్తున్న రెండోవిడత సాయంతో కలిపి 2019 నుంచి ఇప్పటివరకు వైఎస్సార్ రైతుభరోసా కింద రైతులకు రూ.18,777 కోట్ల ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం అందించింది.

### పారదర్శకంగా అర్హుల ఎంపిక

ఒక్క రైతు కూడా నష్టపోకూడదన్న సంకల్పంతో అర్హుల గుర్తింపులో ప్రభుత్వం అత్యంత పారదర్శకత పాటిస్తోంది. అర్హుల జాబితాలను సామాజిక తనిఖీల్లో భాగంగా ఆర్బీకేల్లో ప్రదర్శిస్తూ రైతుల నుంచి అభ్యంతరాలను స్వీకరిస్తోంది. అర్హులై ఉండి లబ్ధిపొందని వారి వివరాలను గ్రీవెన్స్ పోర్టల్‌లో పొందుపరిచి వారిలో అర్హులను గుర్తిస్తోంది. కేంద్రపాలిత ప్రాంతమైన యానాంలో నివసిస్తూ మన రాష్ట్రంలో వ్యవసాయ భూములు ఉన్న 865 మంది రైతులకు కూడా ఈ ఏడాది రూ.13,500 వంతున రైతుభరోసా సాయం అందించారు.

### 6.67 లక్షల మంది రైతులకు వైఎస్సార్ సున్నావడ్డీ రాయితీ

అప్పుల ఊబిలో చిక్కుకోకుండా రైతులకు వడ్డీలేని రుణాలు ఇస్తామన్న హామీమేరకు వైఎస్సార్ సున్నావడ్డీ పంట రుణాల పథకానికి శ్రీకారం చుట్టిన రాష్ట్ర ప్రభుత్వం.. రుణాలను గడువులోగా తిరిగి చెల్లించిన వారికి వడ్డీ రాయితీ ఇస్తోంది. రూ.లక్షలోపు పంట రుణాలను సకాలంలో తిరిగి చెల్లించిన వారికి వైఎస్సార్ సున్నావడ్డీ కింద రాయితీ ఇస్తూ వారికి అండగా నిలుస్తోంది. టీడీపీ ప్రభుత్వ హయాంలో చెల్లించకుండా వదిలేసిన బకాయిలు కూడా చెల్లిస్తూ రైతులకు బాసటగా ఉ ఒడటమేగాక ఏడాది తిరక్కుండానే ఈ వడ్డీ రాయితీ సొమ్మును జమచేస్తోంది.

ఖరీఫ్–2020 సీజన్‌కు సంబంధించి 6.67 లక్షల మంది రైతులకు రూ.112.70 కోట్ల సున్నావడ్డీ రాయితీ సొమ్మును నేడు ముఖ్యమంత్రి వారిఖాతాల్లో జమచేస్తున్నారు. 2014–15లో రూ.3.46 కోట్లు, 2015–16లో రూ.1.91 కోట్లు, 2016–17లో రూ.212.33 కోట్లు, 2017–18లో రూ.345.18 కోట్లు, 2018–19లో రూ.617.78 కోట్లు కలిపి మొత్తం 50 లక్షల మంది రైతులకు రూ.1,180.66 కోట్లు చెల్లించాల్సి ఉండగా, ఇప్పటివరకు 38.42 లక్షల మంది రైతులకు రూ.688.25 కోట్లు జమచేసింది. ఖరీఫ్–2019 సీజన్‌లో 14.28 లక్షల మందికి రూ.289.68 కోట్లు, రబీ2019–20 సీజన్‌లో 5.55 లక్షల మందికి రూ.92.38 కోట్లు చెల్లించింది.

### ఈ–క్రాప్, స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ఆధారంగా..

ఖరీఫ్–2020 సీజన్‌కు సంబంధించి ఈ–క్రాప్‌లో నమోదైన పంట వివరాల ఆధారంగా, స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం వడ్డీ రాయితీ లబ్ధిని వాస్తవ సాగుదారులకు అందించాలని సంకల్పించారు. ఈ సీజన్‌లో రూ.లక్షలోపు 11,03,228 మందికి రూ.6,389 కోట్ల రుణాలు ఇచ్చారు. ఈ–క్రాప్, స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం వీరిలో 6.67 లక్షల మంది సున్నావడ్డీకి అర్హులుగా గుర్తించారు. ఈ జాబితాలను సామాజిక తనిఖీ (సోషల్ ఆడిట్) కోసం ఆర్బీకేల వద్ద ప్రదర్శిస్తున్నారు. ఇలా అర్హత పొందినవారి ఖాతాలకు వైఎస్సార్ సున్నావడ్డీ రాయితీ కింద రూ.112.70 కోట్లను ప్రభుత్వం జమ చేసింది.

### యాంత్రీకరణకు చేయూత

చిన్న, సన్నకారు రైతులకు ఆధునిక వ్యవసాయ యంత్ర పరికరాలను అందుబాటులోకి తీసుకొచ్చిన ప్రభుత్వం వాటికి సంబంధించి సబ్సిడీ సొమ్ము రూ.25.55 కోట్లను నేడు రైతు గ్రూపులకు జమ చేసింది. వైఎస్సార్ యంత్ర సేవాపథకం కింద గ్రామస్థాయిలో ఇప్పటికే 789 యంత్ర సేవా కేంద్రాలను ప్రారంభించగా, తాజాగా మరో 1,720 కేంద్రాలు ఏర్పాటవుతున్నాయి. ఆధునిక యంత్రాలను రైతులకు అందుబాటులోకి తీసుకొచ్చే లక్ష్యంతో వైఎస్సార్ ఆర్బీకేలకు అనుబంధంగా కమ్యూనిటీ హైరింగ్ సెంటర్లను (సీహెచ్‌సీలను) ఏర్పాటు చేస్తున్నారు. వైఎస్సార్ యంత్ర సేవాపథకం కింద గ్రామస్థాయిలో ఒక్కొక్కటి రూ.15 లక్షల విలువైన యంత్ర పరికరాలతో 10,750, క్లస్టర్ స్థాయిలో రూ.25 లక్షల విలువైన వరికోత యంత్రాలతో కూడిన 1,035 యంత్ర సేవాకేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారు.

ఈ పథకం కింద రూ.2,134 కోట్ల విలువైన వ్యవసాయ యంత్రాలను 11,785 రైతుగ్రూపుల ద్వారా గ్రామస్థాయిలో రైతులకు అందుబాటులోకి తీసుకొస్తున్నారు. ఈ మొత్తంలో 854 కోట్లు (40 శాతం) సబ్సిడీ రూపంలో ప్రభుత్వం భరిస్తుండగా, 10 శాతం (రూ.213 కోట్లు) రైతు కమిటీలు భరిస్తున్నాయి. మిగిలిన 50 శాతం (1,067 కోట్లు) బ్యాంకులు రుణంగా ఇస్తున్నాయి. తొలివిడతగా గ్రామస్థాయిలో 3,250 సీహెచ్‌సీలు ఏర్పాటు చేయాలని లక్ష్యంగా కాగా ఇప్పటికే 789 సీహెచ్‌సీలను రైతు దినోత్సవం రోజైన జూలై 8వ తేదీన అందుబాటులోకి తీసుకొచ్చారు. వీటికి సంబంధించి రూ.9.07 కోట్ల సబ్సిడీని జమచేశారు. తాజాగా రూ.69.87 కోట్ల విలువైన యంత్ర పరికరాలతో 1,720 యంత్ర సేవాకేంద్రాలను ఏర్పాటు చేశారు. వీటికి సంబంధించి 40 శాతం సబ్సిడీ మొత్తం రూ.25.55 కోట్లను మంగళవారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతు గ్రూపుల ఖాతాల్లో జమ చేశారు.

## అన్నదాతలకు అండగా రాష్ట్ర ప్రభుత్వం: ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట అక్టోబర్ 26 ప్రజా పాలన ప్రతినిధి:అన్న దాతలకు అడుగడుగునా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్ర భుత్వం అండగా ఉ ంటుందని రాష్ట్ర ప్రభుత్వ విప్, జ గ్గయ్యపేట శాసనసభ్యులు సామినేని ఉదయభాను అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లా డుతూ నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మో హన్ రెడ్డి వైఎస్ఆర్ రైతుభరోసా, వైఎస్ఆర్ సున్నావ డ్డీ, వైఎస్ఆర్ యంత్రసేవాపథకాలకిందరైతులకురూ .2,190 కోట్ల రూపాయలను అందజేయడం జరిగిం ద ని తెలిపారు. 50.37 లక్షల మందికి రూ.2,052 కోట్ల తో వైఎస్ఆర్ రైతుభరోసా, 6.67 లక్షల మందికి రూ .112.70 కోట్లతో వడ్డీ రాయితీ, యంత్ర పరికరాలకు రూ.25.55 కోట్లతో సబ్సిడీ సొమ్మును నేరుగా రైతుల ఖాతాల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ జమచేయడం జరిగిందన్నారు. 50.37 లక్షల మంది రైతులకు వైఎ స్ఆర్ రైతుభరోసా ఖరీఫ్ కోతలు, రబీ సాగుకు సన్న ద్ధమవుతున్న అన్నదాతలకు వైఎస్ఆర్ రైతుభరో సా%--%పీఎం కిసాన్ కింద రెండోవిడత పెట్టుబడి సా యంగా 50.37 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.2 ,052 కోట్లను జమ చేయడం జరిగిందన్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభానికి ముందు తొలివిడతలో దాదాపు 50 లక్షల మంది రైతులకు రూ.7,500 చొప్పున రూ. 3,811.96 కోట్లు జమచేసిన రాష్ట్ర ప్రభుత్వం తాజా గా కౌలుదారులు, అటవీ భూములు సాగుచేస్తున్న రై తులతో సహా 50.37 లక్షల మందికి రెండోవిడత సా యం అందజేయడం జరుగుతుందని, వైఎస్ఆర్ రైతు భరోసా%--%పీఎం కిసాన్ కింద 2019 నుంచి ఏటా మూ డువిడతల్లో రూ.13,500 పెట్టుబడి సాయం అందిస్తు న్నారన్నారు. దీనిలో రూ.7500 మే నెలలోను, రూ.4 వేలు అక్టోబర్‌లోను, మిగిలిన రూ.2 వేలు జనవరిలో ను జమ చేయడం జరుగుతుందన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారికి సహాయం చేయండి: రవాణా శాఖ మంత్రి పేర్ని



గుంటూరు, అక్టోబరు 26 ప్రజాపాలన ప్రతినిధి: రోడ్డు సేఫ్టీ యన్. జి. ఓ కృష్ణా జిల్లా కమిటీ తో విజయవాడలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పేర్ని నానీ ని కలిసి వారి చేతులు మీదుగా గుడ్ సమరిటన్ పోస్టర్లను ప్రారంభించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా రవాణా శాఖ మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సారధ్యంలో రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టారు అని ప్రతిఒక్క జిల్లాలో రోడ్డు భద్రతా అవగాహనా కార్యక్రమాలు నిర్వహి0చే యాక్టీవ్ యన్. జి. ఓ సంస్థలను గుర్తించి వారి ద్వారా నే రోడ్డు భద్రతా అవగాహనా కార్యక్రమాలు చేపట్టాలి అని రోడ్డు సేఫ్టీ యన్. జి.ఓ సేవలు బాగున్నాయి అని వీరికి సంబంధించిన అన్ని రోడ్డు భద్రతా అవగాహనా కార్యక్రమాలు ఫేసుబుక్ ద్వారా నేనుకూడా చూడటం జరుగుతున్నదిఅని, ముఖ్యంగా రోడ్డు సేఫ్టీ ఎడ్యుకేషన్ పై విస్తృతంగా అవగాహన కలిపించాలి అని పనిచేసే యన్. జి. ఓ సంస్థలకు తప్పకుండా ప్రోత్సాహం ఉంటుంది అని,రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని వెంటనే దగ్గరే ఉన్న వైద్యశాలకు తరలింపు లో సహాయం చేయడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి అని,అలా సహాయం అందించినందుకు వారికి ఐదు వేల రూపాయలు నగదు మరియూ ప్రశంసా పత్రం అందజేస్తారు అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్. టి. సి యమ్. డి ద్వారకా తిరుమల రావు రోడ్డు సేఫ్టీ యన్. జి. ఓ కృష్ణా జిల్లా అధ్యక్షుడు బేతు. రామమోహనారావు ఉపాధ్యక్షుడు వాలిశెట్టి సుధాకర్ రావు సెక్రటరీ శివ రాష్ట్ర అధ్యక్షురాలు ఆర్. కె.దుర్గ పద్మజ సభ్యులు బంగారయ్య పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ వారోత్సవాలు



పెనుగంచిప్రోలు అక్టోబర్ 26 ప్రజా పాలనప్రతినిధి:కృ ష్ణా జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ ఆదేశాల మేరకు, నంది గామ డిఎస్పీ శ్రీ నాగేశ్వర్ రెడ్డి సీఐ చంద్రశేఖర్ పర్య వేక్షణలో, ఎస్సై హరిప్రసాద్ మరియు వారి సిబ్బం దితో కలిసి పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ వారోత్సవాలు సందర్భంగా పెనుగంచిప్రోలు పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్ కార్యక్రమం జిల్లాపరిషత్ హైస్కూ ల్, విద్యార్థినీ, విద్యార్థులతో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులకుముందుగా పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం గురించి తెలియజేయడం జరిగింది. అలాగే పోలీసుల విధు లు గురించి, స్టేషన్ లో రిసెప్షన్ కౌంటర్ మరియు క మ్యూనికేషన్ సెట్ యొక్క పనితీరు దాని ఉపయోగా లు స్టేషన్ రికార్డులు , కంప్యూటర్ పరిజ్ఞానం, మహి ళ ల భద్రత దిశ యాప్ పై అవగాహన మరియు స్పంద న కార్యక్రమ%శీ% యొక్క ప్రత్యేకత, మరియు రోడ్డుపై ప్రయాణిస్తున్న సమయంలో పాటించవలసిన ట్రాఫిక్ నియమ నిబంధనలను గురించి వారికి తెలియప ర్చ డం జరిగింది. ఈ కార్యక్రము లో పోలీస్ స్టేషన్ సిబ్బం ది పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్య భద్రతే లక్ష్యంగా ముఖ్యమంత్రి పని చేస్తున్నారు: మంత్రి శ్రీరంగనాథరాజు




ఏలూరు అక్టోబరు 26 ప్రజాపాలన ప్రతినిధి: పశ్చిమగోదావరి జిల్లా ఏలూరు భీమవరం ప్రజల ఆరోగ్య భద్రతే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పని చేస్తున్నారని రాష్ట్ర గృహనిర్మాణశాఖ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు.. కృష్ణాజిల్లా బొమ్ములూరు కు చెందిన దీపక్ నెక్స్ జెన్ ఫీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ అధినేత అడుసుమిల్లి వెంకట సుబ్రహ్మణ్యం సహకారం తో రూ.కోటి ఖర్చుతో స్థానిక ప్ర భుత్వ ఆసుపత్రి వద్ద ఏర్పాటుచేసిన మెడికల్ ఆక్సిజన్ ప్లాంట్ ను ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ సమక్షంలో మంత్రి శ్రీరంగనాథరాజు మంగళవారం ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో మంత్రి శ్రీరంగనాథరాజు మాట్లాడుతూ కరోనా రెండు దశల్లో కూడా అనేకమంది ఆక్సిజన్ అందక చనిపోయారు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ సమయంలో ముఖ్యమంత్రి ఒకపక్క కోవిడ్ కేర్ సెంటర్లను నిర్వహిస్తూ, మరోపక్క రాష్ట్ర వ్యాప్తంగా ఎంపిక చేసిన ప్రభుత్వ ఆసుపత్రుల్లో, ప్రైవేట్ ఆస్పత్రులలో వైద్య సేవలు అందించడం జరిగిందని అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కరోనా వైరస్ ను నియంత్రించడానికి రేయింబవళ్ళు చర్యలు తీసుకోవడం జరిగిందని కరోనా బాధితులు మరణించిన పరిస్థితుల్లో వారి అంత్యక్రియల ను కూడా కుటుంబ సభ్యులు దగ్గరుండి చేయలేని భయానక పరిస్థితులు నెలకొన్నాయని అన్నారు. అయితే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కరోనా మృతుల అంత్యక్రియలను వారి వారి సంప్రదాయబద్ధంగా నిర్వహించేలా చర్యలు తీసుకున్నారని గుర్తు చేశారు. .భీమవరంలో ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ సొంతంగా ఆక్సిజన్ కాన్సన్ ట్రేటర్ను కొనుగోలు చేసి ప్రభుత్వ ఆసుపత్రి కి అందించి అనేకమంది కరోనా బాధితులు ప్రాణాలను కాపాడారని అన్నారు. ఈ దశలో భవిష్యత్తులో ఆక్సిజన్ కొరత రాష్ట్రంలో తలెత్తకుండా ప్రభుత్వ ఆసుపత్రి లలో ఆక్సిజన్ ప్లాంట్ల లను ప్రభుత్వం నిర్మిస్తుందని తెలిపారు .కాగా భీమవరం ప్రభుత్వ ఆస్పత్రికి కృష్ణాజిల్లా బొమ్ములూరు కు చెందిన దీపక్ నెక్స్ జెన్ ఫీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ అధినేత అడుసుమిల్లి వెంకట సుబ్రహ్మణ్యం రూ కోటి ఖర్చుతో మెడికల్ ఆక్సిజన్ ప్లాంట్ నిర్మించి ప్ర భుత్వానికి అప్పగించడం పట్ల ఆయనకు ప్రభుత్వం తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు .కరోనా వైరస్ సమయంలో ప్రాణాలు రక్షించడానికి డబ్బులు కూడా ఉ పయోగపడ లేదని అన్నారు. తాతల నుండి తండ్రుల నుండి ఎంత ఆస్తులు వచ్చాయి, మనం ఎంత సంపాదించాం అనే దానిపై దృష్టి పెట్టకుండా వీలైనంత వరకు సేవా కార్యక్రమాలు చేసి ప్రజల్లో మన పేరును చిరస్థాయిగా నిలిచిపోయేలా ప్రతి ఒక్కరు నడుచుకోవాలని అన్నారు. అడుసుమల్లి వెంకట సుబ్రహ్మణ్యం ను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరు సమాజానికి ఉపయోగపడే విధంగా ఎవరికి వారు స్పందించాల్సి ఉంది అని అన్నారు. భీమవరంలో త్వరలోనే వంద పడకల ఆసుపత్రి నిర్మాణం జరుగుతుందనిఅన్నరు ,సభకు అధ్యక్షత వహించిన ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ కరోనా సమయంలో ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి ప్రజల ఆరోగ్య భద్రత కోసం తీసుకున్న చర్యల వల్ల అనేకమంది వెంటిలేటర్ల మీద ఉ న్న కరోనా బాధితులు కూడా తిరిగి ప్రాణాలతో సురక్షితంగా ఇంటికి చేరుకున్నారని గుర్తు చేశారు. కరోనా వైద్యాన్ని ఆరోగ్య శ్రీ పరిధిలోకి తీసుకోవడంతో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కరోనా బారినుండి ఆదుకున్నారని అన్నారు. అదే సమయంలో భీమవరం ప్రాంతంలో కరోనా బాధితులను ఆదుకోవడానికి తాను సొంతంగా రూ 14 లక్షలు వెచ్చించి ఆక్సిజన్ కాన్సన్ ట్రేటర్స్ ను కొనుగోలు చేసి ప్రభుత్వ ఆసుపత్రికి అందించడం జరిగిందన్నారు. తనతో పాటుగా నియోజకవర్గంలోని అనేక మంది దాతలు కూడా ముందుకు వచ్చి దాదాపు 70ఆక్సిజన్ కాన్సన్ ట్రేటర్స్ ను కొనుగోలు చేసి ప్రభుత్వ ఆసుపత్రికి అందించా రని తెలిపారు. మరో 30 వాటిని జిల్లా కలెక్టర్ కోరిక మేరకు ఏజెన్సీ ప్రాంతానికి పంపించడం జరిగిందని అన్నారు. భీమవరంలో ఆక్సిజన్ ప్లాంట్ ను ఏర్పాటు చేయాలని దాత సుబ్రహ్మణ్యం ను కోరగా ఆయన వెంటనే స్పందించి రూ. కోటి ఖర్చుతో మెడికల్ ఆక్సిజన్ ప్లాంట్ ను ఏర్పాటు చేయడం ఈ ప్రాంత ప్రజలకే కాకుండా నరసాపురం పార్లమెంట్ పరిధిలోని ప్రజలందరికీ కూడా అదృష్టమని అన్నారు. ఈ సందర్భంగా ఆయనకు కృతజ్ఞత లు తెలుపుతున్నాను అని తెలిపారు. ఈ ప్లాంటు నిర్మాణానికి సహకరించిన భగవాన్ ట్రేడర్స్ అధినేత నడింపల్లి వెంకట రామరాజు కు కూడా కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ప్రజా ఆరోగ్యం పై ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వేల కోట్ల నిధులను ఖర్చు చేస్తున్నారని తెలిపారు. ఇందులో భాగంగా నాడు-నేడు పథకంలో ప్రతి ప్రభుత్వాసుపత్రిని అన్ని వసతులతో ఆధునిక రీ స్తున్నామని అన్నారు .ఎమ్మెల్సీ కొయ్యే మోషేన్రాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వైద్యానికి ప్రాధాన్యత కల్పించారని అన్నారు. అనంతరం దాత సుబ్రహ్మణ్యం ను, సహకరించిన నడింపల్లి వెంకట రామరాజు ను మంత్రి శ్రీరంగనాథరాజు, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ,ఎమ్మెల్సీ కొయ్యే మోషేన్రాజు లు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో దీపక్ నెక్స్ జెన్ ఫీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ డైరెక్టర్ ల తో పాటుగా ఏఎంసీ చైర్మన్ తిరు మా ని ఏడుకొండలు, ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహ రాజు ,జెడ్ పి టి సి కాండ్రేగుల నరసింహారావు ,రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ కామన నాగేశ్వరరావు తాసిల్దార్ ఏ వి రమణ రావు, ఎంపీడీవో జి పద్మ, మున్సిపల్ కమిషనర్ ఎం శ్యామల, సూపర్డెంట్ వీరస్వామి, పాల్గొన్నారు.






## సరసమైన ధర అధిక మన్నిక హయర్ రిఫ్రిజిరేటర్లు

పొన్నూరు, అక్టోబర్26 ప్రజా పాలన ప్రతినిధి : సరసమైన ధరతో పాటు అధిక మన్నిక హయర్ రిఫ్రిజిరేటర్ సొంతమని హయర్ కంపెనీ బ్రాంచ్ మేనేజర్ కిషోర్ అన్నారు.ప్రఖ్యాత రిఫ్రిజిరేటర్ కంపెనీ హయర్ వారి సరికొత్త మోడల్స్ ఫ్రిడ్జ్ లను మంగళవారం పొన్నూరు ఈ బజార్ ఎలక్ట్రానిక్స్ షో రూమ్ లో ప్రొప్రైటర్ శ్రీనివాస్ దంపతులు ప్రారభించారు.ముఖ్య అతిధిగా పాల్గొన్న కిషోర్ హయర్ రిఫ్రిజిరేటర్ ల గురించి వివరించారు. 21 రోజుల ఫుడ్ ఫ్రెష్ గా ఉంటుందన్నారు.హయర్ 2, 3 డోర్ కన్వర్టబుల్ రిఫ్రిజరేటర్లు కొత్త కన్వరబుల్ సైడ్ బై సైడ్ రిఫ్రిజరేటర్లను భారత దేశంలోనే రూపొందించినట్లు పేర్కొన్నారు.డియో ఫ్రెష్ టెక్నాల జీతో 683, సిరీస్ ఫ్రిడ్జ్ లను పొన్నూరు లో తొలి సారిగా 682,683 సిరీస్ డబల్ డోర్ రిఫ్రిజిరేటర్లు విడుదల చేశామన్నారు. వీటి గరిష్ఠ ధరలు రూ.80,000 నుంచి రూ. 90.000 వరకు ఉ ంటుందన్నారు.మన ప్రాంత అవసరాలు,వాతావరణం ను దృష్టిలో పెట్టుకుని, దేశీయంగా వీటిని తయారు చేసినట్లు పేర్కొన్నారు. దేశీయంగా ఫ్రీజర్ వినియోగం తక్కువగా ఉంటుందని, దీన్ని దృష్టిలో పెట్టుకుని, అవసరమైన రిఫ్రిజరేటర్ చోటును 62 శాతం నుంచి 83 శాతానికి పెంచుకునేలా రూపొందించినట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో కంపెనీ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## సిబ్బంది సమయపాలన పాటించాలి: కమిషనర్ రాధ



అక్టోబర్26 ప్రజాపాలన ప్రతినిధి పొన్నూరు :పొన్నూరు పట్టణం లోని సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలని మున్సిపల్ కమిషనర్ రాధ అన్నారు. బుధవారం హరిజనవాడ 14వ సచివాలయంలో ఆమె తనిఖీలు నిర్వహించారు. సిబ్బంది హాజరు, దరఖాస్తులు పెండింగ్, వివిధ సంక్షేమ పథకాలు అమలు తీరు తదితర వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కార్యాలయానికి వచ్చే ప్రజలపై మర్యాదగా ప్రవర్తించాలని గడువులోపు సమస్యలు పరిష్కరించేలా కృషి చేయాలని సూచించారు. ఆమె వెంట మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పి ఆర్ టి యు కృష్ణాజిల్లా సిపిఎస్ కన్వీనర్‌గా కొండ్రు శ్యాం బాబు నియామకం



నందిగామ అక్టోబర్ 26 ప్రజా పాలన ప్రతినిధి:పి ఆర్ టి యు కృష్ణాజిల్లా సిపిఎస్ కన్వీనర్ గాకోంద్రు శ్యాం బాబుని నియమించినట్లు తెలిపారు.ఈ సంద ర్భం గాజాక్టో మాజీ అధ్యక్షులు మరియు పిఆర్టియు రాష్ట్ర మాజీ అధ్యక్షుడు శ్రీ గడ్డం నారాయణ రావు మరియు పి ఆర్ టి యు కృష్ణాజిల్లా ప్రధాన కా ర్యదర్శి ఆవుల రాంబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభు త్వం తక్షణమే సి పి ఎస్ రద్దు చేసి సిపియస్ ఉద్యో గుల ఆశలు నెర వేర్చాలని, తక్షణమే పిఆర్సి అమలు చేసి పెండింగ్లో ఉన్న బిఏ లన్నిటిని విడుదల చేయా లని రాష్ట్ర ప్రభు త్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది ఈ సందర్భంగా పి ఆర్ టి యు కృష్ణాజిల్లా సిపిఎస్ క న్వీనర్ గా కోం ద్రు శ్యామ్ బాబుని నియమిస్తూ ని యామక పత్రం అందజేయడం జరిగిందన్నారు ఈ కార్యక్ర మంలో లో పి ఆర్ టి యు రాష్ట్ర కార్యదర్శి శ్రీ నవాబ్ జాని మరి యు పి ఆర్ టి యు రాష్ట్ర ఉ పాధ్యక్షులు కుంటము క్కల సత్యనారాయణ తదిత రులు పాల్గొన్నారు.


జై భీమ్



పూలే, అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)

ఆశయాల సాధన కొరకు నియమించబడిన AP కమిటీలకు

ఆహ్వానం

| తేది | వేదిక: | సమయం |
|---|---|---|
| 31-10-21 | అంబేడ్కర్ టీవీ ఆఫీస్ PARS విజయవాడ | 10:30 AM TO 5 PM |

ఎజెండా

1. స్టేట్ కమిటీ
2. చిత్తూరు నుండి శ్రీకాకుళం వరకు ర్యాలీ
3. మాక్ అసెంబ్లీ
4. కమిటీ నామినేషన్స్
5. ఇతర విషయాలపై చర్చా కార్యక్రమం

స్టేట్ వర్కింగ్ కన్వీనర్స్

శ్రీ వల్లెపు చిన్నరెడ్డెప్ప – స్టేట్ వర్కింగ్ కన్వీనర్ PARS
శ్రీ నమ్మి అప్పారావు – స్టేట్ వర్కింగ్ కన్వీనర్ PARS
శ్రీ అయినవిల్లి నారాయణ గౌడ్ – స్టేట్ వర్కింగ్ కన్వీనర్ PARS
శ్రీ డాక్టర్ పి.పరమశివన్ – స్టేట్ వర్కింగ్ కన్వీనర్ PARS
శ్రీమతి PKM హిల్డన్ – స్టేట్ వర్కింగ్ కన్వీనర్ PARS
డాక్టర్ మోదుగుల సుబ్బారావు – స్టేట్ వర్కింగ్ కన్వీనర్ PARS

శ్రీమతి G.సీతామహాలక్ష్మి బహుజన
CWC మెంబర్, ఏపీ ఇంచార్జ్ PARS

ముఖ్య అతిథులు

డాక్టర్. J.B.రాజు బహుజన (IIS-vrs) – నేషనల్ ప్రెసిడెంట్ PARS
డాక్టర్ కె.శివ భాగ్యారావు బహుజన IRS-vrs – నేషనల్ కన్వీనర్ PARS

జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

# ప్రజాపాలన

సంపాదకీయం

బుధవారం 27, అక్టోబరు 2021


## కరెంట్- బొగ్గు కొరతలో కుట్ర!

కరెంటు కొరత గురించి దేశ వ్యాప్తంగా తీవ్ర ఆందోళన వ్యక్తమౌతున్నది. మోదీ ప్రభుత్వం మాత్రం ఎటువంటి ఇబ్బందీ లేదని ప్రజలను మభ్యపెట్టచూస్తున్నది. దేశంలో 135 థర్మల్ విద్యుత్ పవర్ ప్లాంట్లు ఉన్నాయి. దేశానికి అవసరమయ్యే మొత్తం కరెంటులో 70 శాతం వీటి ద్వారానే ఉత్పత్తి అవుతున్నది. గతంలో ఎన్నడూ లేని విధంగా కరెంట్ ఉత్పత్తికి అవసరమైన బొగ్గు కొరతను ఇవి ఎదుర్కొంటున్నాయి. ఫలితంగా విద్యుత్ కొరత తప్పదని భారతీయ కేంద్ర విద్యుత్ అథారిటీ డేటాయే స్పష్టం చేస్తున్నది. బొగ్గు కొరత మూలంగా 135 థర్మల్ విద్యుత్ ప్లాంట్లలో 106 ప్లాంట్లు తీవ్ర సంక్షోభంలో ఉన్నాయి. సాధారణంగా 14 రోజులకు సరిపడా నిల్వలు ఉండాల్సి ఉండగా ఇప్పుడు రెండు మూడు రోజులకు మించి నిల్వ బొగ్గులేదు. ఈ పరిస్థితికి ఎవరు బాధ్యులు? దేశ వ్యాప్తంగా ఉన్న థర్మల్ విద్యుత్ కేంద్రాలకు 50 శాతం బొగ్గు సరఫరా కేంద్ర ప్రభుత్వానికి చెందిన కోల్ ఇండియా లిమిటెడ్ (సీఐఎల్) నుండే అందుతుంది. గత నాలుగు సంవత్సరాల నుంచి ఈ సంస్థ ఉత్పత్తి తగ్గుతూ వస్తున్నది. అందుకు మోదీ ప్రభుత్వ విధానాలే కారణం. స్వదేశీ బొగ్గుపై ఆధార పడాలనే పేరుతో కొన్ని బొగ్గు గనులను వేలం ద్వారా ప్రైవేటు సంస్థలకు అప్పగించింది. వీటి ద్వారా 12.14 కోట్ల బొగ్గు ఉత్పత్తి అవుతుందని ప్రభుత్వం ప్రకటించింది. ప్రైవేట్ సంస్థలు ఏ కార్యాచరణ చేపట్టకుండా బొగ్గు తవ్వకాలను పక్కన పెట్టి అంతర్జాతీయంగా బొగ్గు ధర తక్కువగా ఉండటంతో దిగుమతులు చేసుకుని లాభాలు గడించాయి. ఫలితంగా దేశంలో గనుల నుంచి తవ్వకాలు పరిమితంగా జరిగాయి. బొగ్గు గనులను ప్రైవేటు సంస్థలకు అప్పచెప్పిన ప్రభుత్వం, కోల్ ఇండియా సంస్థకు అవసరాలకు అనుగుణంగా నిధులు కేటాయించలేదు. దాని వలన కోల్ ఇండియా సామర్థ్యం మేరకు బొగ్గు త్రవ్వకాలు చేపట్టలేకపోయింది. ఈ గొలుసుకట్టు పరిణామాల ఫలితమే బొగ్గు కొరత. విదేశాల నుంచి దిగుమతి చేసుకునే బొగ్గుతో నడిచే విద్యుత్ కేంద్రాలు కూడా సంక్షోభంలో పడ్డాయి. బొగ్గు కొరతను గమనించిన విదేశీ సంస్థలు బొగ్గు ధరలను విపరీతంగా పెంచాయి. కొన్ని చోట్ల టన్నుకు 60 నుంచి 120 డాలర్లకు పెరిగింది. ఇండోనేషియా నుంచి దిగుమతి చేసుకునే బొగ్గుధర 86.68 నుంచి 168 డాలర్లకు ఎగబాకింది. పెరిగిన ధరలు చెల్లించి బొగ్గుకొనేందుకు ప్రభుత్వ సంస్థలకు ఆర్థిక వనరులు లేకపోయాయి. ఇలాంటి పరిస్థితుల్లో కేరళలో నాలుగు, మహారాష్ట్రలో 13 థర్మల్ కేంద్రాలు మూతపడ్డాయి. పంజాబ్‌లో సగం కేంద్రాల్లో ఉత్పత్తి నిలిచిపోయింది. దక్షిణాదిలో అనేక విద్యుత్ కేంద్రాలు మూతపడే పరిస్థితుల్లో ఉన్నాయి. బొగ్గు కొరతను దృష్టిలో పెట్టుకుని గ్యాస్ ఆధారిత ఉత్పత్తి పెంచుదామన్నా ఆ కేంద్రాలు కూడా గ్యాస్ అందక మూతపడుతున్నాయి. ఓఎన్‌జీసీ, రిలయన్స్ సంస్థల నుంచి వీటికి గ్యాస్ అందించేందుకు మోదీ ప్రభుత్వం చర్యలు తీసుకోవటంలేదు. దేశంలో అక్టోబర్ తొలి వారంలోనే 11.3 శాతం కొరత ఏర్పడింది. గత వారంలో సగటున రోజుకు 3,880 మిలియన్ యూనిట్ల (ఎంయూ) వినియోగం ఉండగా 110 ఎంయూల వరకు కొరత ఏర్పడింది. జాతీయస్థాయిలో గ్రిడ్ నిర్వహణను నియంత్రించే 'పవర్ సిస్టమ్ ఆపరేషన్ కార్పొరేషన్' (పోసోకో) నివేదిక ప్రకారం గత పది రోజులుగా పంజాబ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, హర్యానా, బిహార్, ఝార?ండ్ రాష్ట్రాల్లో కరెంట్ కోత తీవ్ర స్థాయిలో ఉంది. రాష్ట్ర సంస్థలు అధికరేట్లు పెట్టి అయినా విద్యుత్ కొనుగోలుకోసం ప్రైవేట్ సంస్థల దగ్గరకు పరుగుతీసే కుట్రతో ఈ కరెంట్, బొగ్గు కొరత ఏర్పడిందని అనేకమంది విశ్లేషకుల అభిప్రాయం. ఇదే లక్ష్యంతో 1957 నాటి చట్టంలో తేనున్న సవరణద్వారా అరణ్యాలు, గిరిజన భూములను కేంద్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకుని బొగ్గు తవ్వకాలను ప్రైవేట్ సంస్థలకు కట్టబెట్టే ఆలోచన మోదీ చేస్తున్నది. ప్రజల అవసరాల పట్ల మోదీ ప్రభుత్వానికి ఏమాత్రం బాధ్యత ఉన్నా ప్రభుత్వ రంగ సంస్థలకు ప్రాధాన్యమిచ్చి బొగ్గు తవ్వకాలు వాటి ద్వారా అధికంగా చేయించివుంటే దేశంలో ఈ బొగ్గు కొరత ఇంతగా ఉండేది కాదు. కానీ, ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మకానికి పెడుతున్న మోదీ ప్రభుత్వం అలా చేస్తుందని అనుకోవటం అమాయకత్వం. తాజాగా ప్రైవేటు విద్యుత్ సంస్థలకు అనుకూలంగా మోదీ ప్రభుత్వం ఆర్డినెన్స్ విడుదల చేసింది. ఈ ఆర్డినెన్స్ ప్రకారం ప్రైవేటు సంస్థలతో కొనుగోలు, ఒప్పందాలు కదిరిన తర్వాత ప్రభుత్వాలు చేసిన సవరణల వలన ఉత్పత్తి సంస్థలకు కలిగే నష్టాన్ని కారకులైనవారే భరించాలని కేంద్ర ప్రభుత్వ ఆర్డినెన్స్ పేర్కొంది. కొత్త విద్యుత్ నిబంధనలు 2021 (టైమ్ లీ రికవరీ ఆఫ్ కాస్ట్స్ డ్యూ టూ చేంజ్ ఇన్ లా) పేరుతో ఈ నోటిఫికేషన్ విడుదలైంది. ప్రైవేటు సంస్థలతో కుదుర్చుకున్న ఒప్పందం నష్టంగా ఉందని ఏ రాష్ట్ర ప్రభుత్వమైనా రద్దు చేసుకుంటే ఆ ప్రైవేటు సంస్థకు సంబంధించిన ఆర్థిక ప్రయోజనాలను ఆ రాష్ట్ర ప్రభుత్వమే నెరవేర్చాల్సి ఉంటుంది. ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ వాడకం రోజుకు 160 మిలియన్ యూనిట్లు. 80 మిలియన్ యూనిట్లు జెన్‌కోనుంచి, 40 మిలియన్ యూనిట్లు కేంద్ర ఉత్పత్తి సంస్థల నుంచి, 30 మి.యూ. పవన విద్యుత్ సంస్థల నుంచి, 15 మిలియన్ యూనిట్లు సౌర విద్యుత్ సంస్థల నుంచి, 40 మి.యూ బహిరంగ మార్కెట్‌లో కొనుగోలు జరుగుతున్నది. నేడు బొగ్గు కొరత వలన జెన్‌కో ఉత్పత్తి 40 మి.యూ., కేంద్ర విద్యుత్ సంస్థల నుంచి 30 మి.యూ. సప్లయ్ పడిపోయింది. పవన్, సౌర విద్యుత్ గణనీయంగా తగ్గింది. బొగ్గు కొరత వలన జెన్‌కో థర్మల్ పాంట్లలో కొన్ని, గ్యాస్ కొరత వలన ఎనిమిది గ్యాస్ ఆధారిత విద్యుత్ కేంద్రాలు మూతపడ్డాయి.రాష్ట్ర జెన్ కో థర్మల్ ప్లాంట్లకు సెప్టెంబరులో 70 వేల టన్నుల బొగ్గు అవసరం కాగా 24 వేల టన్నులు మాత్రమే సరఫరా జరిగింది. ప్రస్తుతం 40 వేల టన్నులుగా ఉంది. రాష్ట్రంలో ఏర్పడిన బొగ్గు కొరతకు ప్రభుత్వానికి ముందు చూపులేకపోవటం ప్రధాన కారణం. బహిరంగ మార్కెట్లో తక్కువ ధరకే లభిస్తుందన్నట్లు చెప్పి ఈ సంవత్సరం మార్చి, ఏప్రిల్, మే నెలల్లో సింగరేణి నుంచి బొగ్గును ఏపీ జెన్ కో తీసుకోలేదు. బహిరంగ మార్కెట్లో తమ ఇష్టానుసారం ధరలు ప్రైవేటు సంస్థలు పెంచుతాయన్న సంగతి రాష్ట్ర ప్రభుత్వానికి తెలియంది కాదు. తెలిసీ ప్రైవేటుసంస్థల నుంచి కొనటమనేది ఉద్దేశ పూర్వకంగా జరిగినదే. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ ప్రైవేట్ సంస్థల ప్రయోజనాలకే ప్రాధాన్యమిస్తున్నాయి. ఇది ఇలా ఉంటే వివిధ ఉత్పత్తి సంస్థలకు 600 కోట్ల వరకు జెన్ కో బాకీ పడిఉండటం కూడా బొగ్గు సేకరణకు అడ్డంకిగా ఉంది. బొగ్గు, కరెంటు కొరత వ్యవహారంలో ఓ ప్రమాదం దాగి ఉంది. ఈ పేరుతో రైతులకు ఇచ్చే ఉచిత కరెంటు, ఎస్సీ, ఎస్టీలకు ఇచ్చే రాయితీ కరెంటును విరమించే అవకాశం పొంచి ఉంది. వ్యవసాయానికి ఉచితంగా కరెంటు ఇవ్వవద్దన్నదే మోదీ ప్రభుత్వ విధానం. బొగ్గు కొరత, నష్టాల పేరుతో మొత్తం విద్యుత్ వ్యవస్థనే ప్రైవేట్ సంస్థలకు అప్పగిస్తున్నది. బొగ్గు, కరెంటు కొరతకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలే కారణమన్నది ప్రజలు గ్రహించాలి. ప్రైవేటీకరణ విధానాలు విడనాడాలనీ, బొగ్గు సమస్యను వెంటనే పరిష్కరించాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఉద్యమించాలి.

# డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ హిందూ, ఇస్లాం, క్రైస్తవ మతాలను కాదని బౌద్ధాన్ని ఎందుకు స్వీకరించారు?

బోధిసత్వ అంబేద్కర్ 1956 అశోక్ విజయదశమి రోజున అక్టోబర్ 14న బౌద్ధాన్ని స్వీకరించారు. రెండు దశాబ్దాల పాటు, బౌద్ధాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేసి, అన్ని ప్రధాన మతాలను స్థూలంగా అధ్యయనం చేసిన తర్వాత బుద్ధుని బోధనలు సంస్కరణలను, హేతుబద్ధతను, శాస్త్రీయ దృక్పథం బౌద్ధంలో పూర్తిగా ఉందని బౌద్ధాన్ని ఎంచుకున్నారు.

బాబాసాహెబ్ భీమరావు అంబేద్కర్ ఎంచుకున్న మత మార్పిడి తరచుగా ప్రజలలో ఉత్సుకత మరియు చర్చనీయాంశంగా ఉంటుంది. బాబాసాహెబ్ లాంటి గొప్ప వ్యక్తి హిందూ మతాన్ని త్యజించినప్పుడు అతను బౌద్ధమతాన్నే ఎందుకు ఎంచుకున్నాడు? ఇస్లాం, క్రైస్తవం లేదా సిక్కు మతాన్ని ఎందుకు ఎంచుకోలేదు? ఆ మత మార్పిడికి సంబంధించి వారి శత్రువులకే కాక, మూలవాసులకు కూడా మిలియన్ డాలర్ ప్రశ్న ఇదే? మత ఎంపికకు సంబంధించి అనేక అపోహలు ఉన్నాయి. 1950లో కోల్‌కతా మహాబోధి సొసైటీ యొక్క మాస పత్రికలో ప్రచురించబడిన 'బుద్ధుడు మరియు అతని మతం యొక్క భవిష్యత్తు' అనే వ్యాసంలో బోదిసత్వ అంబేద్కర్ దీనికి సమాధానమిచ్చారు. వ్యాసంలో, నాలుగు మతాల వ్యవస్థాపకుల వ్యక్తిత్వాలను పోల్చి, "గతంలో ప్రపంచాన్ని మత విశ్వాసాల ద్వారా ప్రేరేపించి, కదిలించి, యుద్ధాలు చేయడమే కాకుండా, విస్తారమైన ప్రజలపై ఆధిపత్యాన్ని మతవిశ్వాసం కలిగించింది". ఆ నలుగురే బుద్ధుడు, జీసస్, మహమ్మద్ మరియు కృష్ణుడు.

బుద్ధుడు 100% మానవుడు, స్వయం ప్రకటిత దేవుడు కాదు. డాక్టర్ అంబేద్కర్ బుద్ధుడిని మినహా మిగిలిన ముగ్గురు దేవుళ్ళ నుండి వేరు చేసి, బౌద్ధం స్వీయ-తిరస్కరణ చేసిందని, "బైబిల్ అంతటా, జీసస్ క్రైస్ట్ తాను దేవుని కుమారుడని మరియు దేవుని రాజ్యంలో ప్రవేశించాలనుకునే వారు జీసస్ను దేవుని కుమారునిగా అంగీకరించకపోతే, దేవుని రాజ్యంలో ప్రవేశింపజాలరని నొక్కి చెప్పారు.

మహమ్మద్ ప్రవక్త మరొక ముందు అడుగు వేసి జీసస్ లాగానే అతను కూడా తాను దేవుని దూత అని పేర్కొన్నాడు. కానీ మహమ్మద్ చివరి ప్రవక్త అని నొక్కి చెప్పాడు. జీసస్ మరియు మహమ్మద్ ఇద్దరినీ దాటి క్షత్రియ కృష్ణుడు మరొక రెండు అడుగులు ముందుకు వేసి, కృష్ణుడు కేవలం దేవుని కుమారుడిగా లేదా దేవుని దూతగా సంతృప్తి చెందడానికి నిరాకరించాడు. తనను తాను దేవుడిగా పిలుపించుకోవడంలో కూడా సంతృప్తి చెందలేదు. కృష్ణుడు 'పరమేశ్వరుడు' అని చెప్పుకున్నాడు లేదా అతని అనుచరులు అతనిని "దేవాధిదేవ" అని వర్ణించారని, డాక్టర్ అంబేద్కర్ దేవుళ్ళ గూర్చి తెలియచేశారు.

బుద్ధుడు గూర్చి డాక్టర్ అంబేద్కర్ తన వ్యాసంలో "బుద్ధుడు తనకు తానుగా అలాంటి దేవుళ్ళ స్థితిని ఎప్పుడూ అంగీకరించలేదు. బుద్ధుడు ఒక మనిషి కుమారుడిగా జన్మించాడు మరియు ఒక సాధారణ వ్యక్తిగా ఉండటానికి సంతృప్తి చెందాడు. ఒక సాధారణ వ్యక్తిగా బుద్ధుడు బహుజన హితాయ బహుజన సుఖాయ అనే సువార్తను ప్రకటించాడు. అతను ఏ అతీంద్రియ శక్తులు, అభూత కల్పనలు, పరిశుద్ధాత్మ శక్తులను ఎప్పుడూ విశ్వసించలేదు. అతీంద్రియ శక్తులను నిరూపించడానికి, అద్భుతాలు చేయడానికి స్వస్థతలు సూచక క్రియలు, మాయలు మర్మాలు ప్రదర్శించలేదు.

బోధిసత్వ బాబాసాహెబ్ అంబేద్కర్ బుద్ధుడు మార్గదాత మాత్రమేనని మరియు మోక్షదాతలుగా చెప్పుకుంటున్న దేవుళ్ళ మధ్య స్పష్టమైన వ్యత్యాసాన్ని చెప్పాడు. యేసు, మహమ్మద్ మరియు కృష్ణుడు తమకు తాముగా మోక్షదాతలు చెప్పుకున్నారు. బుద్ధుడు ఒక మార్గదాత పాత్ర పోషించినందుకు డాక్టర్ అంబేద్కర్ సంతృప్తి చెందాడు.ి

ఒక విషయం పట్ల కారణం మరియు పని అనుభవం ఉండాలి గాని, గుడ్డి నమ్మకం కాదు. డాక్టర్ అంబేద్కర్ బుద్ధునికి మరియు దేవుళ్ళకు మధ్య మరొక వ్యత్యాసాన్ని కనుగొనడానికి నలుగురు మత గురువులతో పోల్చారు. జీసస్ మరియు మహమ్మద్ ఇద్దరూ తాము బోధించినదే దేవుని వాక్యమని, వాక్యము దేవుడై ఉన్నాడని, బోదనలలోని అనుమానాలను సందేహాలను తీర్చుకోవడానికి అవకాశం లేదు. తమను ఎవ్వరూ ప్రశ్నించజాలరని ప్రకటించారు. కృష్ణుడు, తన సొంత ఊహ ప్రకారం, దేవతల దేవుడు కాబట్టి, ఎలాంటి తప్పు చేయలేని ప్రశ్న కూడా తలెత్తలేదు. కనీసం ప్రశ్నించే తత్వానికి వ్యతిరేకమైనది మతవిశ్వాసాలు.ి

డాక్టర్ అంబేద్కర్ చాలా స్పష్టంగా హిందూ మతంతో పాటు, ఇతర అన్య మతాలను కూడా తృణీకరించారన్నది 100% వాస్తవమైన విషయము.ి

బుద్ధుడు తాను బోధించిన విషయంలో ఎలాంటి తప్పులు లేవని పేర్కొనలేదు. బుద్ధుడు మహాపరినిబ్బన సూత్రంలో, తన అనుచరులు బుద్ధుని బోధనలే సరైనవని మరియు సత్యానికి కట్టుబడి ఉన్నదని అంగీకరించకూడదని ప్రధాన శిష్యుడు ఆనందతో చెప్పాడు. కారణం మరియు అనుభవం ఆధారంగా, ఒక నిర్దిష్ట సమయంలో మరియు వాస్తవ పరిస్థితులలో వారు హేతుబద్దతను కనుగొంటే అనుచరులు అతని బోధనలను సవరించడానికి లేదా విడిచిపెట్టడానికి కూడా స్వేచ్ఛ కలిగి ఉంటారు.

# చమురు వడ్డనలు చాలించండి



పెట్రోలు, డీజిలు ధరలు అక్టోబర్ 23, 2021నాటికి రికార్డు స్థాయిలో పెరిగాయి. హైదరాబాదులో పెట్రోల్ ధర లీటరుకు రూ.111.55కు డీజిల్ ధర రూ.104.70కి పెరిగింది. 2010లో లీటరు పెట్రోల్ ధర రూ.52, డీజిల్ ధర రూ.38. వీటి ధరలు పెరగడం దాదాపు రోజువారీ కార్యక్రమం అయిపోయింది. ఇలా ఇంతకు ముందెప్పుడూ జరగలేదు. అంతర్జాతీయంగా ముడిచమురు ధరల కారణంగా, రూపాయి విలువ క్షీణించడం వంటి కారణాల వల్ల పెట్రోలు, డీజిల్ ధరలు పెరుగుతున్నాయన్నది కేంద్రం వాదన. వాస్తవానికి పెట్రో ధరల పెరుగుదలకు ఇవి పాక్షికంగా మాత్రమే కారణమవుతాయి. అసలు కారణాలు, నిజాలు మరేవో ఉన్నాయి. వాటిని విశ్లేషించి చూపడమే ఈ వ్యాసం ఉద్దేశ్యం. కేంద్ర పెట్రోలియం, సహజవాయువు మంత్రిత్వ శాఖలోని పెట్రోలియం ప్లానింగు, విశ్లేషణల సెల్ (%బూాజ%) నుంచి, పార్లమెంటులో సభ్యుల ప్రశ్నలకు కేంద్రం ఇచ్చిన సమాధానాల నుంచి సేకరించిన గణాంకాలనే ఈ వ్యాసంలో పేర్కొంటు న్నాను. 2014లో బిజెపి అధికారంలోకి వచ్చేనాటికి లీటర్ పెట్రోలుపై కేంద్ర సుంకాలు రూ.9.48 కాగా, లీటరు డీజిల్‌పై రూ.3.56గా ఉండేవి. ఆ సుంకాలలో ప్రాథమిక ఎక్సైజ్ సుంకం, ప్రత్యేక అదనపు ఎక్సైజ్ సుంకం, రోడ్డు సెస్సులు కలిపి ఉన్నాయి. కేంద్రం 2014లో ఈ సుంకాలను లీటరు పెట్రోలుపై రూ.10.43, డీజిల్‌పై రూ.4.52ల వరకు పెంచింది. 2015లో వాటిని సవరించి లీటరు పెట్రోలుపై రూ.9.13, లీటరు డీజిల్‌పై రూ.6.66 అదనంగా సుంకం విధించింది. పెట్రోలు, డీజిల్‌పై కేంద్ర పన్నులలో తదుపరి పెద్ద పెరుగుదల 2020లో జరిగింది. జూన్ 2014లో 109 అమెరికన్ డాలర్లు ఉన్న ముడి చమురు ధరలు 2020 మార్చిలో బ్యారెల్‌కు 33.36 డాలర్లకు, మే 2020లో 30.61 డాలర్లకు పడిపోయాయి. అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు భారీగా తగ్గిన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం తెలివిగా, పౌరులకు అర్థం కాని విధంగా సెస్‌లు, సర్‌ఛార్జీలను రికార్డు స్థాయిలో పెంచింది. పెట్రోలు, డీజిలుపై 2020 మార్చిలో కేంద్రం లీటరుకు రెండు రూపాయల మేరకు ప్రత్యేక అదనపు ఎక్సైజ్ సుంకాన్ని పెంచింది. దీనితోపాటు లీటరుకు ఒక రూపాయి చొప్పున రోడ్ సెస్ కూడా పెంచింది. 2020 మే నెలలో రెండిటిపై రోడ్డు సెస్సును లీటరుకు రూ.8 చొప్పున పెంచింది. పెట్రోలుపై ప్రత్యేక అదనపు ఎక్సైజ్ సుంకాన్ని మరో రెండు రూపాయలు, డీజిల్‌పై రూ.5 పెంచింది. 2021--22 బడ్జెట్‌లో కేంద్ర వ్యవసాయ మౌలిక సదుపాయాలు, అభివృద్ధి సెస్సు (%ూ×ఇజ%) పేరిట కొత్త సెస్సును పెట్రోలుపై లీటరుకు రూ.2.5, డీజిల్‌పై రూ.4 వడ్డించింది. ఈ విధంగా, మార్చి 14, 2020 నుంచి సెస్సులు, సర్‌ఛార్జీలను పెట్రోలు, డీజిల్‌పై వరుసగా రూ.14.50, రూ.19లు పెంచారు. ప్రస్తుతం, వీటితో సహా మొత్తం ఎక్సైజ్ సుంకాలు లీటరు పెట్రోలుపై రూ.32.90లు కాగా డీజిల్‌పై రూ.31.80 బాదుతోంది. ఇందులో ప్రాథమిక ఎక్సైజ్ సుంకం పెట్రోలుపై రూ.1.4 కాగా డీజిలుపై రూ.1.8 మాత్రమే. ఇది చాలా తక్కువ. ఫైనాన్స్ కమిషను సూచించిన పంపిణీ విధానం ప్రకారం రాష్ట్రాలతో ప్రాథమిక ఎక్సైజు సుంకాన్ని మాత్రమే పంచుకోవడం జరుగుతుంది. కేంద్రం 2014 నుంచి 2020 మధ్య కాలంలో ఎక్సైజు సుంకాలను పెట్రోల్‌పై 216 శాతానికి పైగా, డీజిల్‌పై 604 శాతానికి పైగా పెంచడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఎక్సైజ్ సుంకాలతో పాటు, దిగుమతి చేసుకున్న ముడిచమురుపై కేంద్రం కస్టమ్స్ సుంకాలను విధిస్తోంది. మన దేశం ముడిచమురు అవసరాలలో దాదాపు 89 శాతం మేరకు దిగుమతి చేసుకుంటోంది. 2014-15లో దిగుమతి చేసుకున్న ముడిచమురుపై కస్టమ్స్ సుంకం మెట్రిక్ టన్నుకు రూ.50 కాగా, ఇప్పుడు మరో రూపాయి పెరిగింది. 2020 మార్చి, మే నెలల్లో ఎక్సైజ్ సుంకాల పెరుగుదల చాలా ఎక్కువగా జరిగింది. 2020 మార్చి నాటికి అంతర్జాతీయ విపణిలో చమురు ధరలు బాగా పడిపోయాయి. ఈ నేపథ్యంలో వినియోగదారులపై భారాన్ని తగ్గించడానికి కేంద్రానికి మంచి అవకాశం వచ్చింది. కానీ దానికి భిన్నంగా విపరీతంగా సుంకాలను పెంచింది. దాంతో దేశ ఆర్థిక వ్యవస్థపై చాలా ప్రతికూల ప్రభావం పడింది. ఇప్పటికైనా కేంద్రప్రభుత్వం చమురుపై సుంకాలను తగ్గించాల్సిన అవసరం ఉందనడానికి చాలా కారణాలు ఉన్నాయి. అవి... ఇప్పుడు భారత్‌లో ముడి చమురు ధర బ్యారెల్‌కు 83 అమెరికన్ డాలర్ల కంటే ఎక్కువగా ఉన్నది. మే 2020లో ఉన్న 31.61 డాలర్లతో పోలిస్తే ఇది 171 శాతం కంటే ఎక్కువ. కేంద్రానికి పెట్రోలియం రంగం (కస్టమ్స్ అండ్ ఎక్సైజ్) నుంచి 2014-15లో రూ.1,72,065 కోట్ల ఆదాయం రాగా, అది 2020-21లో రూ.4,55,069 కోట్లకు పెరిగింది. ఈ పెరుగుదల 165 శాతం. 2020-21 సంవత్సరంలో సుంకాలను బాగా పెంచడంతో పెట్రోలియం ఆదాయం రూ.1,20,754 కోట్లు పెరిగింది. దేశంలో పెట్రోలు, డీజిల్ వినియోగం ఇప్పుడు కొవిడ్ మహమ్మారికి ముందున్న స్థాయికి చేరుకుంటున్నది. కొవిడ్ నియంత్రణ వల్ల ఆర్థిక కార్యకలాపాలు పెరిగాయి. మార్కెట్ ఆశాజనకంగా ఉంది. పెట్రోలు, డీజిల్ వినియోగం మరింతగా పెరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. దీని వల్ల కేంద్ర ఆదాయం కూడా పెరుగుతుంది. పన్నుల వనరులలో కేంద్రం ఎల్‌పిజి(వంటగ్యాస్)ని కూడా విడిచిపెట్టలేదు. 2013-14లో ఎల్‌పిజిపై కస్టమ్స్, ఎక్సైజ్ సుంకాలు లేవు. కానీ ఇప్పుడు గృహావసరాల కోసం వినియోగించే 14.2 కిలోల సిలిండర్‌పై 5 శాతం కౌంటర్‌వైలింగ్ కస్టమ్స్ డ్యూటీ, అయిదు శాతం గూడ్స్ సర్వీసు టాక్స్ విధిస్తున్నారు. దాంతో గృహ వినియోగదారులపై 10 శాతం భారం పడుతున్నది. అంతర్జాతీయంగా చమురు ధరలు పెరగడంతో పాటు ఎల్‌పీజీ ధరలు కూడా పెరిగాయి. ఇప్పుడు 14.2కిలోల ఎల్‌పిజి సిలిండర్ ధర హైదరాబాద్‌లో రూ.952. పార్లమెంటులో అనేక ప్రశ్నలకు ఇచ్చిన లిఖితపూర్వక సమాధానంలో, కేంద్ర పెట్రోలియం మంత్రి 14.2కిలోల ఎల్‌పిజి సిలిండర్ ధర మార్చి 1, 2014న రూ.410.50 ఉన్నదని వివరించారు. అంటే ప్రస్తుత ధర దాదాపు 132 శాతం అధికం. ఇది దృష్టిలో ఉంచుకుని పెట్రోల్, డీజిల్‌పై పన్నులతో పాటు సబ్సిడీ సిలిండర్‌లపై కూడ పన్ను తగ్గింపు గురించి కూడ తగిన నిర్ణయం తీసుకోవాలి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కేంద్రం ఆదాయం గణనీయంగా పెరిగింది. అది బడ్జెట్ అంచనాలను మించిపోయే అవకాశం సైతం ఉంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి 5 నెలల్లో (ఏప్రిల్ నుండి ఆగస్టు వరకు) కేంద్రం మొత్తం ఆదాయం రూ.7,93,493 కోట్లు కాగా, గత ఏడాది ఇదే కాలంలో రూ.3,70,642 కోట్లు. గత ఏడాది ఇదే కాలంలో వసూళ్లు బడ్జెట్ అంచనాల్లో 18.3 శాతం ఉండగా, ప్రస్తుత సంవత్సరంలో ఆగస్టు వరకు అవి 44.4 శాతానికి పెరిగాయి. పెట్రోలియం ఉత్పత్తుల ధరలు, ప్రధానంగా ముడి చమురు ధరలు తగ్గినప్పుడు సుంకాల పెంపు ద్వారా ఎంతో ఆదాయాన్ని గడించింది. కనుక ఇప్పుడు అంతర్జాతీయ మార్కెటులో ముడి చమురు ధరల పెరుగుదలను పరిగణనలోకి తీసుకుంటూ కేంద్రం పెట్రో సుంకాలను తగ్గించి వినియోగదారులకు సాంత్వన కలిగించాల్సిన సమయం వచ్చింది.

# రైతులకు 18వేల కోట్ల రూపాయలు చెల్లించిన ముఖ్యమంత్రి: మార్గాని భరత్



ఏలూరు, అక్టోబరు 26 ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్రంలో వైఎస్ఆర్ రైతు భరోసా క్రింద 55 లక్షల మంది రైతులకు 18 వేల కోట్ల రూపాయలు రెండున్నర సంవత్సరాలలో రాష్ట్ర ముఖ్యమంత్రి రైతులకు చెల్లించడం జరిగిందని రాజమండ్రి పార్లమెంట్ సభ్యులు మార్గాని భరత్ కుమార్ తెలిపారు. మంగళవారం వైఎస్సార్ రైతు భరోసా, వైఎస్ఆర్ సున్నా వడ్డీ పంట రుణాలు , వైఎస్ఆర్ యంత్ర సేవా పథకం కింద రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి తాడేపల్లి క్యాంప్ కార్యాలయం నుండి ఆన్ లైన్ ద్వారా బటన్ నొక్కి రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేశాను. ఈ కార్యక్రమంలో ఏలూరు కలెక్టర్ కార్యాలయం నుండి పాల్గొన్న అనంతరం రాజమండ్రి పార్లమెంటు సభ్యులు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులకు , మహిళలకు పెద్ద ఎత్తున సహాయం అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో రైతులు ఆత్మహత్యలు ఎక్కువగా జరిగాయని ఆయన అన్నారు. వైఎస్సార్ ప్రభుత్వం కరోనా సమయంలో కూడా రైతులకు మహిళలకు ఎన్నో పథకాలు అమలు చేసిన సంక్షేమ ప్రభుత్వం ఆయన అన్నారు . రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చెప్పాడంటే చేస్తాడు అనే నమ్మకం ప్రజలలో ఏర్పడింది ఆయన తెలిపారు. మహిళలకు రైతులకు పెద్ద పీట వేస్తూ వారి సంక్షేమం దిశగా అడుగులు వేస్తున్నారని ఆయన అన్నారు. ఉంగుటూరు శాసనసభ్యులు పుప్పాల వాసు బాబు మాట్లాడుతూ జిల్లాలో వైఎస్సార్ రైతు భరోసా పీఎం కిసాన్ పథకం కింద 2019- 20 సంవత్సరం మొదటి విడతలో 3, 33 ,508 మంది రైతులకు 450 .23 కోట్ల రూపాయలు , 2020- 21 సంవత్సరం లో రెండవ విడతలో 3,45,908 మంది రైతులకు 467.02 కోట్లు, 2021- 22 సంవత్సరంలో మూడవ విడత 3,19 ,949 మంది రైతులకు239. 96 కోట్ల రూపాయలు చెల్లించినట్లు ఆయన తెలిపారు. ఈ రోజు వైఎస్సార్ రైతు భరోసా కింద 68.08 కోట్లు , వైయస్సార్ సున్నా వడ్డీ పంట రుణాల కింద 7 కోట్ల 59 లక్షలు ,వైయస్సార్ యంత్ర సేవ పథకం క్రింద 110 గ్రూపులకు 3.38 కోట్లు సబ్సిడీ విడుదల చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ నెలలోనే ఆసరా పథకం కింద మహిళలకు 640 కోట్ల రూపాయలు అందించడం జరిగిందని ఇప్పుడు మరల వైఎస్సార్ రైతు భరోసా , వైయస్ఆర్ సున్నా వడ్డీ పథకం ,వైయస్సార్ యంత్ర సేవ పథకాల ద్వారా 2190 కోట్లు ఈ రోజు ముఖ్యమంత్రి గారు రైతుల బ్యాంక్ అకౌంట్ లో జమ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. రైతాంగం తరఫున రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఆయన అన్నారు. ఉచిత కరెంటు ,రైతు భరోసా , వైయస్సార్ సన్న వడ్డీ , వైయస్సార్ యంత్ర సేవ పథకం తదితర పథకాలు ప్రవేశపెట్టి రైతు పక్షపాతిగా రాష్ట్ర ముఖ్యమంత్రి నిరూపించుకున్నారని , రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది అనే ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి తన పాలన సాగిస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ కౌవురు శ్రీనివాస్ , చింతలపూడి శాసనసభ్యులు ఆర్ . ఎలిజా ,గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు ,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన భజన పోటీలు



గోనెగండ్ల అక్టోబరు 26 ప్రజాపాలన ప్రతినిధి: మండల కేంద్రమైన గోనెగండ్ల గ్రామ పెద్దల ఆధ్వర్యంలో శ్రీ చింతలాముని నల్లారెడ్డి స్వాముల వారి నెల పూజ సందర్భంగా సోమవారం రాత్రి నిర్వహించిన భజన పోటీలు ఘనంగా ముగిశాయి. ఈ పోటీలలో కడిమెట్లకు చెందిన లక్ష్మీ చెన్న భజన బృందం వారు మొదటి బహుమతి గెలుచుకున్నారు. మొదటి బహుమతి అయిన 20 తులాల వెండిని దాత ప్రభాకర్ నాయుడు విజేత లక్ష్మీ చెన్నకు అందజేశారు. రెండవ బహుమతి 18 తులాల వెండిని హంపాకు చెందిన విరుపాక్షేశ్వర బృందం గెలుచుకున్నారు. మూడవ బహుమతి అయిన పదిహేను తులాల వెండిని ముత్తుకూరుకు చెందిన ఆంజనేయ బృందం గెలుచుకున్నారు. నాలుగో బహుమతి అయిన 10 తులాల వెండిని తుమ్మిళ్లకు చెందిన వీరాంజనేయ బృందం గెలుచుకున్నారు. ఐదవ బహుమతి అయిన 9 తులాల వెండిని బన్నూరుకు చెందిన సుంకుల బృందం గెలుచుకున్నారు. ఆరవ బహుమతిని శివ కేశవ బృందం,ఏడవ బహుమతిని భీర లింగేశ్వర బృందం, 8వ బహుమతిని లింగమయ్య బృందం, తొమ్మిదవ బహుమతిని గోమాత బృందం,పదవ బహుమతిని మారెమ్మ బృందం,పదకొండవ బహుమతిని శ్రీ మారుతీ బృందం గెలుచుకున్నారు.

# నిషేధిత గుట్కా, ఖైనిలు విక్రయిస్తే కఠిన చర్యలు: ఎస్సై ప్రసాద్.



అక్టోబర్26 ప్రజా పాలన ప్రతినిధి పొన్నూరు :ప్రభుత్వం నిషేధించిన గుట్కా ఖైనీ లు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని పట్టణ ఎస్ఐ ప్రసాద్ అన్నారు. పట్టణ సీఐ శరత్ బాబు ఆదేశాల మేరకు బుధవారం పట్టణంలోని కిళ్లి బంకులు, వివిధ వ్యాపార షాపులలో ఖైని, గుట్కా లు అమ్ముతున్నారన్న సమాచారంతో తనిఖీలు నిర్వహించారు. ఖైనీ, గుట్కా లు అమ్మ రాదని షాపు యజమానులను హెచ్చరించారు.

# అన్నదాతలకు ముందుగానే దీపావళి పండుగ: కొఠారు అబ్బయ్య చౌదరి



ఏలూరు అక్టోబరు 26 ప్రజాపాలన ప్రతినిధి: అన్నదాతలకు అడుగడుగునా అండగా ఉంటూ వ్యవసాయాన్ని పండుగ చేస్తానని ఇచ్చిన హామీని నెరవేర్చడంలో భాగంగా జగనన్న ప్రభుత్వం రైతులకు నేడు వైయస్ఆర్ రైతు భరోసా, వైయస్ఆర్ సున్నా వడ్డీ మరియు వైయస్ఆర్ యంత్ర సేవా పథకాల ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 2,190 కోట్ల రూపాయలను నేడు గౌరవ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ వైయస్ జగన్మోహన్‌రెడ్డి అన్నదాతల ఖాతాల్లో జమ చేసి ముందుగానే రైతుల లోగిళ్లలో దీపావళి కాంతులను తీసుకువచ్చారని దెందులూరు ఎమ్మెల్యే శ్రీ కొఠారు అబ్బయ్య చౌదరి తెలియజేశారు. విత్తు నుంచి విక్రయం వరకు రైతు సంక్షేమమే లక్ష్యంగా గౌరవ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి సేద్యానికి మరింత భరోసా కల్పించడంలో భాగంగా పంటల సాగు కోసం రైతన్నలకు వైయస్ఆర్ రైతు భరోసా పెట్టుబడి సాయం కింద రాష్ట్ర వ్యాప్తంగా 50.37 లక్షల మంది లబ్ధిదారుల ఖాతాల్లో 2,052 కోట్ల రూపాయలను జమ చేయగా, దెందులూరు నియోజకవర్గంలో 25,703 మంది రైతులకు 5,77,77,500/- రూపాయలను జమ చేయడం జరిగిందని, అందులో భాగంగా దెందులూరు మండలంలోని 7,069 మంది రైతులకు 1,58,99,500/- రూపాయలను,
పెదపాడు మండలంలోని 5,535 మంది రైతులకు రూ. 1,27,91,000/-
పెదవేగి మండలంలోని 10,703 మంది రైతులకు రూ. 2,38,09,000/- మరియు
ఏలూరు రూరల్ మండలంలోని 2,396 మంది రైతులకు రూ. 52,24,99,500/- లబ్ధి చేకూరిందని ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి వెల్లడించారు.

అలాగే రైతులు అప్పుల ఊబిలో చిక్కుకోకూడదనే ఉద్దేశంతో పంట సాగు కోసం ఆర్థిక అవసరాల నిమిత్తం రూ. లక్ష లోపు రుణాలను తీసుకుని సకాలంలో చెల్లించిన 6.67 లక్షల మంది అర్హులైన రైతులకు వైయస్ఆర్ సున్నావడ్డీ పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 112.70 కోట్ల రూపాయలను వడ్డీ రాయితీగా రైతుల ఖాతాల్లో జమ చేయగా, దెందులూరు నియోజకవర్గంలో 863 ఖాతాల్లో 13,68,902.76/- రూపాయలను జమ చేయడం జరిగిందని, అందులో భాగంగా దెందులూరు మండలంలోని 315 ఖాతాల్లో 5,39,977.15/- రూపాయలను,
పెదపాడు మండలంలోని 353 ఖాతాల్లో రూ. 4,90,049.88/-
పెదవేగి మండలంలోని 94 ఖాతాల్లో రూ. 1,90,225.25/- మరియు
ఏలూరు మండలంలోని 101 ఖాతాల్లో రూ. 1,48,650.48/- లబ్ధి చేకూర్చి అండగా నిలవడం జరిగిందని ఎమ్మెల్యే గారు స్పష్టం చేశారు.

ఇలా రైతుల సంక్షేమమే ధ్యేయంగా జగనన్న ప్రభుత్వం ముందుకు వెళ్తోందని, దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక రైతు సంక్షేమ పథకాల ద్వారా అన్నదాతల హృదయాల్లో గౌరవ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారు చెరగని ముద్ర వేసుకున్నారని ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి కొనియాడారు..

# సమాజ సేవకులకు ప్రభుత్వ గుర్తింపు



నరసాపురం, అక్టోబరు.26 (ప్రజాపాలన ప్రతినిధి) : సమాజానికి సేవలు అందించిన వారికి ప్రభుత్వ గుర్తింపు ఉంటుందని రాష్ట్ర గృహనిర్మాణ శాఖమంత్రి చెరుకువాడ శ్రీరంగనాధరాజు అన్నారు. మంగళవారం స్థానిక నరసాపురం - పాలకొల్లు రోడ్డులో హెచ్.పి.పెట్రోల్ బంక్ వద్ద మహేంద్ర ట్రాక్టర్స్ కంపెనీవారి మెగా ఉచితసర్వీస్ మరియు ఉచిత డెంటల్ క్యాంపును శాసనసభ్యులు ముదునూరి ప్రసాదరాజు, మాజీమంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడుతో కలసి మంత్రి శ్రీ రంగనాధ రాజు ప్రారంభించారు. భీమవరం విష్ణు దంతవైద్య కళాశాల వారి ఆదర్యంలో డెంటల్ క్యాంపును శాసనసభ్యులు ముదునూరి ప్రసాదరాజు, ఇంప్లిమెంట్ స్టాల్ ను మాజీమంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి రంగనాథరాజు మాట్లాడుతూ ఏ వ్యాపార అభివృద్ధి అయినా వినియోగదారుల నమ్మకం వారికి అందించే సేవలపైన ఆధారపడి ఉంటుందని ఇటువంటి సేవా కార్యక్రమాల వలన ప్రజలకు, రైతులకు మంచి మేలు జరుగుతాయని అన్నారు. నరసాపురం డివిజన్ ముఖ్యంగా డెల్టా ప్రాంతంలో మహీంద్రా ట్రాక్టర్లు మరియు దంతవైద్య మెగా ఉచిత సర్వీస్ క్యాంప్ నిర్వహించుట శుభ పరిణామని దీనిని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. గతంలోకంటే మహీంద్రా కంపెనీవారు ఆధునిక పరిజ్ఞానంతో ట్రాక్టర్లు ,యంత్రపరికరాలు తయారుచేస్తున్నారని తక్కువ ఖర్చుతో ఎక్కువ ఫలసాయం అందించేవిధంగా యంత్రాలు తయారుచేసి రైతులకు అందజేయాలని తేలికపాటి యంత్రాలు కాలానుగుణంగా తమ ట్రాక్టర్లు, యంత్రపరికరాలను తయారుచేసి రైతులకు అందించాలని లాభసాటి వ్యవసాయానికి కృషి చెయ్యాలని ఆయన సూచించారు. శాసనసభ్యులు ముదునూరి ప్రసాదరాజు మాట్లాడుతూ నరసాపురం నియోజకవర్గ పరిధిలో దంతవైద్య శిబిరం, ట్రాక్టర్స్ సర్వీసింగ్ సెంటర్లు ఉచితంగా నెలకొల్పడం ముదావహమని అన్నారు. రైతులకు, ప్రజలకు మేలుచేసే కార్యక్రమాలు స్వాగతిస్తామని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో మహీంద్రా సోమసాయి ఏజెన్సీస్ అధినేత సి.హెచ్. ఏ.ఆర్. కె.వర్మ, మేనేజర్ గొర్తి శ్రీనివాస్, కార్పొరేషన్ డైరెక్టర్స్ పోలిశెట్టి గోపీనాథ్, మావూరి సత్యనారాయణ, కౌన్సిలర్లు వన్నెంరెడ్డి శ్రీనివాస్, వైకేఎస్, దొండపాటి స్వామి, గుగ్గిలపు మురళి, పోలిశెట్టి బాబా, మేడిది రాము తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ - స్వచ్ఛ విజయవాడనే లక్ష్యం: ఎమ్మెల్యే మల్లాది విష్ణు

**ఎమ్మెల్యే గారి చేతుల మీదుగా గృహ యజమానులకు 3 రకాల చెత్త సేకరణ డబ్బాల పంపిణీ**



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి :పరిశుభ్రతలో ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే ఆదర్శంగా నిలబెట్టేలా రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ సంకల్పానికి శ్రీకారం చుట్టిందని ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. క్లీన్ ఆంధ్రప్రదేశ్(క్లాప్) కార్యక్రమంలో భాగంగా 58 వ డివిజన్ లో నిర్వహించిన 3 రకాల చెత్త బుట్టల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే మల్లాది విష్ణు , డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తడి చెత్త, పొడి చెత్త మరియు హానికర వ్యర్థ పదార్థాలను వేర్వేరుగా సేకరించవలసిన ఆవశ్యకతపై గృహ యజమానులకు శాసనసభ్యులు వివరించారు. ప్రజా భాగస్వామ్యంతో యాంత్రికంగా ఇంటింటి నుంచి చెత్త సేకరణ, వ్యర్థాల శుద్ధి, ప్రతీ ఇంటిలో కంపోస్టు ఎరువులు తయారు చేసేలా చేయడమే స్వచ్ఛ సంకల్పం ప్రధాన ఉద్దేశమన్నారు. ఇందులో భాగంగా సీఎం జగన్మోహన్ రెడ్డి ఇటీవల బెంజి సర్కిల్ వద్ద 4,097 చెత్త సేకరణ వాహనాలను ప్రారంభించగా.. విజయవాడ నగరానికి 250 వాహనాలు కేటాయించడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రజలంతా ఆరోగ్యకరమైన పరిసరాల్లో ఆహ్లాదంగా గడపాలన్నదే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని చెప్పుకొచ్చారు. 100 రోజుల కార్యక్రమంలో భాగంగా దోమలు ఎక్కువగా ఉండే ప్రదేశాలు, నీరు నిలిచే ప్రాంతాలపై శానిటేషన్ సిబ్బంది ప్రధానంగా దృష్టి సారించడం జరుగుతుందన్నారు. కావున నగర పరిశుభ్రతకు గృహ యజమానులందరూ సహకరించాలని కోరారు. ఇతర రాష్ట్రాల్లోని నగరాలను పోల్చి చూస్తే విజయవాడ కార్పొరేషన్ పారిశుద్ధ్యంలో మెరుగైన స్థానంలో ఉందన్నారు. ఇప్పటికే స్వచ్ఛతలో నగరానికి కేంద్రం నుంచి పలు అవార్డులు వచ్చాయని.. ప్రజలందరూ ఇదేవిధంగా పరిశుభ్రతను పాటిస్తే స్వచ్ఛ విజయవాడ అవార్డు కూడా వచ్చే అవకాశం ఉందని మల్లాది విష్ణు అన్నారు. అనంతరం డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజారెడ్డి మాట్లాడుతూ.. ప్రజలందరూ చెత్తను కాలువల్లో పడవేయకుండా, చెత్త బుట్టలను వినియోగించాలని సూచించారు. తదనంతరం ఇంటింటికీ వెళ్లి గృహ యజమానులకు 3 రకాల చెత్త డబ్బాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు అవుతు శ్రీనివాస్ రెడ్డి, శౌరీ, అఫ్రోజ్, వీఎంసీ అధికారులు, శానిటేషన్ సిబ్బంది, వార్డు వాలంటీర్లు పాల్గొన్నారు.

# ఎకెటిపిఎమ్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే మల్లాది విష్ణు

**అదనపు తరగతి గదుల నిర్మాణ పనుల పరిశీలన**

**విద్యార్థుల అవసరాలకు తగ్గట్లుగా మౌలిక సదుపాయాల కల్పన: ఎమ్మెల్యే మల్లాది విష్ణు**



విజయవాడ, అక్టోబరు 26 ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాడు-నేడు కార్యక్రమం ద్వారా ప్రతి ప్రభుత్వ పాఠశాల ప్రైవేటు పాఠశాలలకు దీటుగా మౌలిక సదుపాయాలు కల్గి ఉన్నాయని ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. సత్యనారాయణపురంలోని ఎ కె టి పి ఎమ్ పాఠశాలలో అభివృద్ధి పనులను పర్యవేక్షించవలసిందిగా స్థానిక కార్పొరేటర్ శర్వాణి మూర్తి ఎమ్మెల్యే ని కోరగా ఆయన ఆకస్మికంగా పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా అదనపు తరగతి గదుల నిర్మాణ పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. నెల రోజులలో పనులు పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. విజయవాడ నగరంలోనే అత్యధికంగా 1,860 మంది విద్యార్థులు చదువుతున్న ఏకైక పాఠశాల ఎ కె టి పి ఎమ్ పాఠశాల అని మల్లాది విష్ణు అన్నారు. అటువంటి పాఠశాలలో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకు.. రూ. 42 లక్షలతో 6 అదనపు గదులను నిర్మిస్తున్నట్లు తెలియజేశారు. పనులు పూర్తి చేసేందుకు మరో రూ. 8 లక్షలు అవసరమవుతుందని అంచనా వేసినట్లు తెలియజేశారు. దీనిని నగర కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లి.. పనులు పూర్తిచేసే దిశగా కృషి చేస్తామన్నారు. దీనికి తోడు నాడు-నేడు కార్యక్రమంలో భాగంగా పాత బ్లాక్ లో మరో 5 అదనపు తరగతుల గదుల నిర్మాణానికి పర్మిషన్ వచ్చిందని.. త్వరలోనే పనులు ప్రారంభిస్తామని వెల్లడించారు. మరోవైపు పాఠశాలలో ఏటా పెరుగుతున్న విద్యార్థుల సంఖ్యను దృష్టిలో ఉంచుకుని.. ఒకటి, రెండు తరగతుల విద్యార్థులను సమీపంలోని సందక పరశురాములు పాఠశాలలోని అంగన్వాడీ స్కూల్ కు మార్చే దిశగా ఆలోచన చేస్తున్నట్లు తెలియజేశారు. దీని ద్వారా హైస్కూల్ కు సంబంధించి ఎక్కువ మంది విద్యార్థులకు అడ్మిషన్ కల్పించేందుకు వీలు ఏర్పడుతుందని వివరించారు. అటు విద్యాప్రమాణాలను, ఇటు మౌలిక సదుపాయాలను మెరుగుపరిచి సర్కారీ స్కూళ్లను సరికొత్తగా తీర్చిదిద్దే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు ఈ సందర్భంగా మల్లాది విష్ణు గారు మరోసారి స్పష్టం చేశారు. కార్యక్రమంలో నాయకులు యల్లాప్రగడ సుధీర్, ఎస్. శ్రీనివాస్, కె.ఫణి, కోలవెన్ను కొండ, కొప్పవరపు మారుతి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# జి.ఓ. నెం 10 ని తక్షణమే రద్దు చేయాలి



**ఘంటశాల,** అక్టోబరు 26 ప్రజాపాలన ప్రతినిధి: జి.ఓ. నెం 10 ని వెంటనే రద్దు చేయాలనీ , సంచుల వాపసును వెనక్కి తీసుకోవాలనీ ఘంటశాల, చల్లపల్లి, మొవ్వ మండలాల డీలర్లు సంయుక్తంగా నిరసన తెలిపారు. డీలర్లు మాట్లాడుతూ 2020 పి.డి.ఎఫ్ కందిపప్పు ఉచితంగా మార్చిన దానికి బకాయిలు వెంటనే చెల్లించాలన్నారు. 2021 కందిపప్పు సరుకు డబ్బులు, దిగుమతి చార్జీలు కూడా ప్రభుత్వమే భరించాలన్నారు. మాకు రావలిసిన ఐ.సి.డి.యస్. యం.డి.యం కమీషన్‌ను వెంటనే చెల్లించాలన్నారు. అంతేకాక పలురకాల డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎం.ఎల్.యస్. పాయింట్ ఇన్చార్జికి పురుషోత్తమ శర్మకు మెమోరాంథం సమర్పించారు. ఈ నిరసన కార్యక్రమంలో ఘంటశాల, మొవ్వ, చల్లపల్లి మండలాల డీలర్ల అధ్యక్ష, కార్యదర్శులు, డీలర్లు పాల్గొన్నారు.



## ఇన్చార్జ్ మంత్రి కొడాలి నాని అధ్యక్షతన శ్రీకాకుళం జిల్లా సమీక్షా మండలి సమావేశం

శ్రీకాకుళం, ప్రజాపాలన ప్రతినిధి అక్టోబర్ 26: శ్రీకాకుళం జిల్లా సమీక్షా మండలి సమావేశం జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి, రాష్ట్ర పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవేంకటేశ్వర రావు (నాని) అధ్యక్షతన మంగళవారం జరిగింది. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్, రాష్ట్ర శాసన సభ స్పీకర్ తమ్మినేని సీతారాం, రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి డా. సీదిరి అప్పల రాజు, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ పిరియ విజయ, పార్లమెంటు సభ్యులు బెల్లాన చంద్ర శేఖర రావు, శాసన మండలి సభ్యులు దువ్వాడ శ్రీనివాస్, పాకలపాటి రఘు వర్మ, శాసన సభ్యులు విశ్వసరాయి కళావతి, కంబాల జోగులు, గొర్లె కిరణ్ కుమార్, కాళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్, డిసిసిబి చైర్మన్ కరిమి రాజేశ్వర రావు, జిల్లా వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు డా.ఎస్.వి.నేతాజీ,జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్, జాయింట్ కలెక్టర్లు సుమిత్ కుమార్, డా. కె.శ్రీనివాసులు, ఆర్.శ్రీరాములు నాయుడు, ఐటిడిఏ పిఓ బి.నవ్య, టెక్కలి సబ్ కలెక్టర్ వికాస్ మర్మత్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు వైద్యం అందించటంలో అలసత్వం తగదు - నేషనల్ క్వాలీటీ అస్యూరెన్స్ స్టాండర్స్ బృందం



**ఘంటశాల,** అక్టోబరు 26 ప్రజాపాలన ప్రతినిధి: ప్రజలకు వైద్యసేవలు అందించటంలో ఏమాత్రం అలసత్వం ఉండరాదనీ నేషనల్ క్వాలిటీ అస్యూరెన్స్ స్టాండర్స్ బృందం పేర్కొంది. 25 నుంచి 26 వరకు రెండు రోజుల పాటు ఘంటశాలపాలెం ప్రాథమికారోగ్య కేంద్రంలోని మందుల గౌడోన్‌లను, అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు సక్రమంగా జరుగుతున్నాయా లేదా అని నేషనల్ క్వాలీటీ అస్యూరెన్స్ స్టాండర్స్ బృందం వైద్యులు డా. రీటాకల్రా, డా. నీషీగంద కూటీలు క్షణ్ణంగా పరిశీలించి సూచనలు, సలహాలు అందించారు. అలాగే ఓ.పి. విభాగముతోపాటు ప్రజలకు అందుతున్న పూర్తి వైద్య సేవలను పూర్తి స్థాయిలో పరిశీలించి సూచనలు సలహాలు అందించారు. వద్దన్నారు. వీరితో పాటు డా. వి. రాజేష్అనిల్, డా.జి. రాజేంద్రప్రసాద్, డా. ప్రతిభ, సిబ్బంది పాల్గొన్నారు.


## జాబ్ మేళాను నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగ పరుచుకోవాలి

**చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి**



చీరాల(ఒంగోలు) అక్టోబరు 26 ప్రజాపాలన ప్రతినిధి: : ప్రత్యేకించి చీరాలలో నిరుద్యోగ యువత కోసం, ఈ నెల 31వ తేదీ ఆదివారం ఏర్పాటుచేసిన, జాబ్ మేళాను నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగ పరుచుకోవాలని,చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి కోరారు.మున్సిపాలిటీ పరిధిలోని ఎన్ ఆర్ అండ్ పీయంహైస్కూల్ నందు, నిర్వహించబడనున్న జాబ్ మేళా కార్యక్రమానికి సంబంధించిన, పోస్టర్ను చీరాల శాసనసభ్యులు బలరాం కృష్ణ మూర్తి విడుదల చేశారు. ఈ జాబ్ మేళాలో, సుమారు 25 ప్రముఖ కార్పొరేట్ కంపెనీలు పాల్గొంటాయని, 1500 పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని, మరిన్ని వివరాలకు 99666 91863, 99666 91865 ఫోన్ నంబర్లను సంప్రదించాలని, మున్సిపల్ కౌన్సిలర్లు మించాల సాంబశివరావు, కీర్తి వెంకట్రావు లు కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్‌రావు,మున్సిపల్ కౌన్సిలర్లు మించాల సాంబశివరావు, కీర్తి వెంకట్రావు, బత్తుల అనిల్, ఎబినేజరు, నియోజకవర్గ వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## వివాదాస్పదంగా మారిన కమిషనర్ల బదిలీ




ప్రకాశం: జిల్లాలోని కనిగిరిలో కమిషనర్ల బదిలీ వ్యవహారం వివాదాస్పదంగా మారింది. బదిలీపై కనిగిరి కార్యాలయానికి నూతన కమిషనర్ డీటీవీ కృష్ణారావు వచ్చారు. అయితే గ్రేస్ పీరియడ్ ఇంకా ఉన్నందున రిలీవ్ కాలేదని ప్రస్తుత కమిషనర్ చెబుతున్నారు. ఇద్దరు కమిషనర్లు ఆఫీస్‌లోనే ఉండడంతో సిబ్బంది అయోమయంలో పడ్డారు.

# ప్రజల ఆరోగ్యభద్రతే ప్రభుత్వ లక్ష్యం : మంత్రి శ్రీరంగనాథరాజు



భీమవరం, అక్టోబర్ 26 (ప్రజాపాలన ప్రతినిధి) :ప్రజల ఆరోగ్యభద్రతే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పనిచేస్తున్నారని రాష్ట్ర గృహనిర్మాణశాఖ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. కృష్ణాజిల్లా బొమ్ములూరుకు చెందిన దీపక్ నెక్స్ జెన్ ఫీడ్స్ అధినేత అడుసుమిల్లి వెంకటసుబ్రహ్మణ్యం సహకారంతో రూ. కోటి ఖర్చుతో స్థానిక ప్రభుత్వఆసుపత్రి వద్ద ఏర్పాటుచేసిన మెడికల్ ఆక్సిజన్ ప్లాంటును మంగళవారం శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాసుతో కలసి మంత్రి శ్రీరంగనాథరాజు ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో మంత్రి శ్రీరంగనాథరాజు మాట్లాడుతూ కరోనా రెండు దశల్లో అనేకమంది ఆక్సిజన్ అందక చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆసమయంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విమానాల ద్వారా కూడా ఆక్సిజన్ ను తీసుకొచ్చి కరోనా బాధితుల ప్రాణాలను రక్షించారని అన్నారు. ఒకపక్క కోవిడ్ కేర్ సెంటర్లను నిర్వహిస్తూ, మరోపక్క రాష్ట్ర వ్యాప్తంగా ఎంపికచేసిన ప్రభుత్వ ఆసుపత్రుల్లో, ప్రైవేట్ ఆస్పత్రులలో వైద్యసేవలు అందించడం జరిగిందని అన్నారు. ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, వలంటీర్ల ద్వారా ఇంటింటికి ఫీవర్ సర్వేలు కూడా చేయడం జరిగిందని కరోనా బాధితులు మరణించిన పరిస్థితుల్లో వారి అంత్యక్రియలను కూడా కుటుంబ సభ్యులు దగ్గరుండి చేయలేని భయానక పరిస్థితులు నెలకొన్నాయని అయితే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కరోనా మృతుల అంత్యక్రియలను వారివారి సాంప్రదాయాలకు అనుగుణంగా నిర్వహించేలా చర్యలు తీసుకున్నారని మంత్రి గుర్తుచేశారు. కరోనా వల్ల రాష్ట్ర ఆర్థికపరిస్థితి మరింతగా దెబ్బతిన్నప్పటికీ, కరోనాను జయించడమే లక్ష్యంగా పెద్దఎత్తున నిధులను ఖర్చు చేశారని కరోనా బాధితులను రక్షించడానికి ప్రజా ప్రతినిధులుగా తమపరిధిలో ఉన్న ప్రతిపనిని చిత్తశుద్ధితో నిర్వహించామని తెలిపారు .భీమవరంలో ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ సొంతంగా ఆక్సిజన్ ఉత్పత్తి పరికరాలను కొనుగోలుచేసి ప్రభుత్వ ఆసుపత్రికి అందించి అనేకమంది కరోనా బాధితులు ప్రాణాలను కాపాడారని అన్నారు. ఈ దశలో భవిష్యత్తులో ఆక్సిజన్ కొరత రాష్ట్రంలో తలెత్తకుండా ప్రభుత్వ ఆసుపత్రిలలో ఆక్సిజన్ ప్లాంట్లను ప్రభుత్వం నిర్మిస్తుందని తెలిపారు. భీమవరం ప్రభుత్వ ఆస్పత్రికి కృష్ణాజిల్లా బొమ్ములూరుకు చెందిన దీపక్ నెక్స్ జెన్ ఫీడ్స్ ఇండస్ట్రీస్ అధినేత అడుసుమిల్లి వెంకట సుబ్రహ్మణ్యం రూ కోటి ఖర్చుతో మెడికల్ ఆక్సిజన్ ప్లాంట్ నిర్మించి ప్రభుత్వానికి అప్పగించడం పట్ల ఆయనకు ప్రభుత్వం తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నామని మంత్రి రంగనాథరాజు అన్నారు. కరోనా వైరస్ సమయంలో ప్రాణాలు రక్షించడానికి డబ్బులు కూడా ఉపయోగపడలేదని తాతలనుండి తండ్రులనుండి ఎంత ఆస్తులు వచ్చాయి, మనం ఎంత సంపాదించాం అనే దానిపై దృష్టి పెట్టకుండా వీలైనంతవరకు సేవా కార్యక్రమాలు చేసి ప్రజల్లో మనపేరును చిరస్థాయిగా నిలిచిపోయేలా ప్రతిఒక్కరు నడుచుకోవాలని అడుసుమల్లి వెంకట సుబ్రహ్మణ్యంను ఆదర్శంగా తీసుకుని ప్రతిఒక్కరు సమాజానికి ఉపయోగపడే విధంగా ఎవరికివారు స్పందించాల్సి ఉందని అన్నారు. భీమవరంలో త్వరలోనే వంద పడకల ఆసుపత్రి నిర్మాణం జరుగుతుందని ఈఆస్పత్రి నిర్మాణానికి ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ కుటుంబ సభ్యులు నాలుగు ఎకరాల విలువైన భూమిని ప్రభుత్వానికి అప్పగించడం పట్ల ఆయనకు ప్రజలపట్ల ఉన్న ప్రేమ ,అభిమానం తెలియజేస్తుందని అన్నారు. శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ కరోనా సమయంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రజల ఆరోగ్య భద్రతకోసం తీసుకున్న చర్యలవల్ల అనేకమంది వెంటిలేటర్ల మీదఉన్న కరోనా బాధితులు కూడా తిరిగి ప్రాణాలతో సురక్షితంగా ఇంటికి చేరుకున్నారని గుర్తు చేశారు. కరోనా వైద్యాన్ని ఆరోగ్య శ్రీ పరిధిలోకి తీసుకోవడంతో పాటుగా బ్లాక్ ఫంగస్ వైద్యంకూడా ఆరోగ్యశ్రీ పరిధిలోకి తీసుకొచ్చి సామాన్య, మధ్యతరగతి ప్రజలను ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కరోనా బారినుండి ఆదుకున్నారని అన్నారు. అదే సమయంలో భీమవరం ప్రాంతంలో కరోనా బాధితులను ఆదుకోవడానికి తాను సొంతంగా రూ 14 లక్షలు వెచ్చించి ఆక్సిజన్ కాన్సన్ ట్రేటర్స్ ను కొనుగోలు చేసి ప్రభుత్వ ఆసుపత్రికి అందించడం జరిగిందన్నారు. తనతో పాటుగా నియోజకవర్గంలోని అనేకమంది దాతలు ముందుకువచ్చి దాదాపు 70 ఆక్సిజన్ కాన్సన్ ట్రేటర్లను కొనుగోలుచేసి ప్రభుత్వ ఆసుపత్రికి అందించారని మరో 30 వాటిని జిల్లా కలెక్టర్ కోరిక మేరకు ఏజెన్సీ ప్రాంతానికి పంపించడం జరిగిందని అన్నారు. భీమవరంలో ఆక్సిజన్ ప్లాంటును ఏర్పాటు చేయాలని దాత సుబ్రహ్మణ్యంను కోరగా ఆయన వెంటనే స్పందించి రూ. కోటి ఖర్చుతో మెడికల్ ఆక్సిజన్ ప్లాంటును ఏర్పాటు చేయడం ఈ ప్రాంత ప్రజలకే కాకుండా నరసాపురం పార్లమెంట్ పరిధిలోని ప్రజలందరికీ కూడా అదృష్టమని అన్నారు. ఈ సందర్భంగా ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని ఈప్లాంటు నిర్మాణానికి సహకరించిన భగవాన్ ట్రేడర్స్ అధినేత నడింపల్లి వెంకట రామరాజుకు కూడా కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ప్రజాఆరోగ్యంపై ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వేలకోట్ల నిధులను ఖర్చు చేస్తున్నారని అన్నారు. అనంతరం దాత సుబ్రహ్మణ్యంను, సహకరించిన నడింపల్లి వెంకటరామరాజును మంత్రి శ్రీరంగనాథరాజు, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ,ఎమ్మెల్సీ కొయ్యే మోషేన్ రాజులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో దీపక్ నెక్స్ జెన్ ఫీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ డైరెక్టర్లతో పాటుగా ఏఎంసీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు, ఎంపీపీ పేరిచర్ల విజయ నరసిం రాజు , జెడ్పిటిసి కాండ్రేగుల నరసింహారావు, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ కామన నాగేశ్వరరావు, తాసిల్దార్ ఏవి రమణరావు, ఎంపీడీవో జి పద్మ, మున్సిపల్ కమిషనర్ ఎం శ్యామల, సూపరింటెండెంట్ వీరస్వామి, సర్పంచులు కోళ్ల బాలకృష్ణ , మంగతాయారు, తిరుమాని శ్రీనివాస్, వీరవెల్లి శ్రీనివాస్ ,జల్లా కొండయ్య ,వెంకటేష్ , కొట్టి కుటుంబరావు ,ఏ ఎస్ రాజు, గూడూరి ఓంకార్, నామన మహేష్, కోమటి రాంబాబు, కోడే యుగంధర్, మద్దాల రమణ, నల్ల రాంబాబు, ముద్దుల కరుణ కుమార్ ,నాగరాజు శ్రీనివానరాజు, శ్రీరాంపురం ఫణిరాజు తదితరులు పాల్గొన్నారు..

## ఈ నెల 28న, సొంతగ్రామానికి మిజోరామ్ రాష్ట్ర గవర్నర్ రాక

**ఏర్పాట్లు పరిశీలించిన చీరాల ఎమ్మెల్యే కరణం బలరాం**



చీరాల(ఒంగోలు) అక్టోబరు 26 ప్రజాపాలన ప్రతినిధి: : మిజోరాం రాష్ట్రగవర్నర్‌గా బాధ్యతలు చేపట్టినతర్వాత, కంభంపాటి. హరిబాబు మొట్టమొదటి సారిగా, తన సొంతగ్రామమైన (పుట్టిన ఊరు) తిమ్మసముద్రం ఈ నెల 28వ తేదీనవిచ్చేస్తున్న సందర్భంగా, గవర్నర్ పర్యటనఏర్పాట్లను, చీరాల డిఎస్.పి శ్రీకాంత్ తో కలిసి,అదే గ్రామానికి చెందిన రైతుబిడ్డ, చీరాలశాసనసభ్యులు కరణంబలరాంకృష్ణమూర్తి పరిశీలించారు.కట్టుదిట్టంగా ఏర్పాట్లు ఉండేలా, తగిన చర్యలు తీసుకోవాలని డీఎస్పీకి సూచించారు. ఆయన వెంట కరణంరమేష్, చీరాల మున్సిపల్ చైర్మన్ శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ జైసన్‌బాబు ,కో ఆప్షన్ సభ్యులు,మించాల సాంబశివరావు, కీర్తి వెంకట్రావు తదితరమున్సిపల్ కౌన్సిలర్‌లు, కోఆప్షన్‌సభ్యులు,తిమ్మసముద్రం గ్రామ ప్రజలు,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సెయింట్ ఆన్స్‌లో యం.సి.ఏ విద్యార్థులకు, ప్రారంభమైన ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ పై వర్క్‌షాపు



చీరాల(ఒంగోలు) అక్టోబరు 26 ప్రజాపాలన ప్రతినిధి: : చీరాల సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి, నందు, ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ వారి ఆధ్వర్యములో, మాస్టర్ ఆఫ్ కంప్యూటర్‌అప్లికేషన్స్ (యం.సి.ఎ)విభాగము రెండవ సం. చదువుతున్న విద్యార్థులకు ఇంటర్ నెట్ ఆఫ్ థింగ్స్ పై ఆరు రోజుల వర్క్ షాపు ను ప్రారంభించినట్లు కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల.లక్ష్మణరావు, కళాశాల ప్రధాన అధ్యాపకులు మొయిదవేణుగోపాలరావు సంయుక్తముగా ఒక ప్రకటనలో తెలియజేశారు.ఈ కార్యక్రమములో ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్, విజయవాడ నుండి యస్.కె.యమ్.తాజ్‌బాష, యం.ప్రఫుల్ కుమార్ పాల్గొంటునట్లు యం.సి.ఎ విభాగాధిపతి డా.సి.హరికిషన్ తెలియజేశారు.ఈ కార్యక్రమములో కళాశాల ప్రధానఅధ్యాపకులు మాట్లాడుతూ,నేటి ఆధునిక ప్రపంచాన్ని ఒక గ్లోబల్ విలేజ్ గా మార్చి, ఆధునిక జనాల జీవన రీతిని, సులభతరంగా మార్చిన ఘనత, ఇంటర్ నెట్ ఆఫ్ థింగ్స్‌కు దక్కుతుందని తెలిపారు. ఈ సందర్భముగా విద్యార్థులు ఇంటర్ నెట్ ఆఫ్ థింగ్స్ పై అవగాహనపెంచుకోవాలని తెలిపారు. ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్‌ను పూర్తిస్థాయిలో అందుబాటులోవచ్చినట్లైతే, ప్రపంచం మొత్తం ఒక స్మార్ట్‌నగరంగా రూపొందుతుందని తెలిపారు.యం.సి.ఎ విభాగాధిపతి డా.సి.హరికిషన్ మాట్లాడుతూ, ఇంటర్నెట్కు యంత్రాలు,పరికరాలు అనుసంధానించి, వాటిలోని సెన్సార్ ద్వారా డేటాను సమీకరించుకొని, వాటిని స్మార్ట్ ఫోన్ లేదా లాప్ టాప్ ద్వారా ఆపరేట్ చేయటాన్ని, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ అని అంటారని తెలిపారు. దీని ద్వారా ఆఫీసులో ఉన్న వ్యక్తులు, వారి ఇంటిలో ఉన్న టి.వి. ఎ.సి, వాషింగ్ మెషీన్, లాంటి వాటిని కంట్రోల్ చేయవచ్చునని తెలిపారు. అలాగే ఒక పేషంట్ యొక్క ఆరోగ్యస్థితిని, ఇంటర్ నెట్ ఆఫ్ థింగ్స్ ద్వారా, ఎక్కడనుండి అయినా డాక్టర్ పర్యవేక్షించవచ్చునని తెలిపారు. రైతులు పొలంలో ఉన్న మోటారును, కంట్రోల్ చేయవచ్చునని తెలిపారు. ఇదే విధముగా స్మార్ట్ హెరీమ్, స్మార్ట్ ఫార్మింగ్, బయోమెట్రిక్ సిస్టమ్స్ వంటి వాటిలో, ఇంటర్ నెట్ ఆఫ్ థింగ్స్ ను ఉపయోగించవచ్చునని తెలిపారు.ఈ వర్క్ షాపునకు డా.ఆర్.మురుగదాస్ కన్వీనర్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ కార్యక్రమములో యం.సి.ఎ.విభాగ అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.





## కనకనాగవరపమ్మ అమ్మవారికి కానుకగా బంగారపునేత్రాలు

**దాతలను ఘనంగా సత్కరించిన దేవస్థాన కమిటీ ప్రతినిధులు**

చీరాల(ఒంగోలు)అక్టోబరు 26 ప్రజాపాలన ప్రతినిధి: : వేటపాలెం,రామన్నపేటపంచాయతీ, రావూరిపేటశివారులో వేంచేసి ఉన్నటువంటి, శ్రీ కనక నాగవరపమ్మ వారి దేవస్థానంలో,అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారి దర్శనం చేసుకుని, మొక్కులు చెల్లించుకున్నారు. వేటపాలెం పంచాయతీ జాగాబత్తిని వారి వీధి గ్రామస్తులు, ఒంగోలు ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీ విశ్రాంతప్రిన్సిపాల్ జాగాబత్తుని రమేష్‌బాబు, వారిధర్మపత్ని కాత్యాయని,వారి కుమార్తెలు, కుటుంబ సభ్యులు కలిసి, అమ్మవారికి సుమారు 50వేల రూపాయల విలువగల బంగారపు నేత్రాలు(కళ్ళు) కానుకగా అందజేశారు.అమ్మవారి పేరు మీద బహుకరించి, శ్రీ కనకనాగవరపమ్మ అమ్మవారి దేవస్థానం, ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ అచ్చంశెట్టి బానుమూర్తి, ఆలయమేనేజర్ శివనాగదాసుకి అందజేశారు. ఆలయ సంప్రదాయం ప్రకారం దాతలను ఘనంగా సత్కరించారు.ఒక భక్తుడు చిన్న వెండిగిన్నె 1 కానుకగా ఇవ్వడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో ధర్మకర్తలు బండ్ల బాబు, ఆలయసిబ్బంది ప్రవీణ్‌కుమార్, శ్రీనివాసరావు, కోటేశ్వరరావు, పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరి మహిళల దుర్మరణం




అనంతపురం: జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే దారుణంగా మృతి చెందారు. గుమ్మగట్ట మండలం 75 వీరాపురం దగ్గర రోడ్డు ప్రమాదం జరిగింది. ప్రయాణికులతో వెళుతున్న ఆటో బోల్తా పడింది. ఆటలో ఉన్న ఇద్దరు మహిళలు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. మరొకరికి తీవ్ర గాయాలు అయ్యాయి. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో ఓపెన్ హౌస్

**పోలీసు ఆయుధాల ప్రదర్శన (ఓపెన్ హౌస్ ఎగ్జిబిషన్)ను ప్రారంభించిన జిల్లా ఎస్పీ ఉత్సాహంగా పాల్గొని ఆయుధాల గురించి ఇతర సాంకేతిక అంశాలను తెలుసుకున్న విద్యార్థులు**





కృష్ణాజిల్లా మచిలీపట్నం, అక్టోబరు 26 ప్రజాపాలన ప్రతినిధి: అనునిత్యం పోలీసులు విధినిర్వహణలో వాడే ఆయుధాల, పోలీస్ స్టేషన్లో విధివిధానాలు ,ఉపయోగించే పరికరాలు, రికార్డు లు గురించి విద్యార్థులు, ప్రజలు తెలుసుకోవడం ఎంతో అవసరం అని దానికై జిల్లా పోలీసు కార్యాలయము వద్ద ఉన్న పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో ఓపెన్ హౌస్ ఎగ్జిబిషన్ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ శ్రీ సిద్ధార్థ్ కౌశల్ ఐపీఎస్ గారు ప్రారంభించి ఎగ్జిబిషన్ తిలకించడానికి వచ్చిన విద్యార్థులతో మమేకమై వారికి ఉన్న సందేహాలను అనుమానాలను నివృత్తి చేశారుపోలీసు అమర వీరుల వారోత్సవాల సంధర్బంగా ఈ రోజు పేరడ్ మైదానంలో ఏర్పాటు చేసిన ఓపెన్ హౌస్ ఎగ్జిబిషన్ లో ఎస్పీ గారు మాట్లాడుతూ... పోలీసులు విధి నిర్వహణలో భాగంగా వారు వినియోగించే ఆయుధాలు , దుస్తులు, పనిముట్లు, నేరదర్యాప్తునకు ఉపయోగించే నూతన సాంకేతిక పరికరాలు తదితర విషయాలను విద్యార్దులకు, ప్రజలకు తెలియజేయడానికి ఈ ఓపెన్ హౌస్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారుఈ ఓపెన్ హౌస్ కార్యక్రమంలో సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన పరికరాలు, . బాంబు డిస్పోజబుల్ టీం, ఫింగర్ ప్రింట్, పోలీసు కంట్రోల్ రూమ్, కమ్యూనికేషన్స్, నేర పరిశోధనలో ఉపయోగించే డాగ్ స్క్వాడ్ బృందాలు, ఆయుధాల %--% విడి భాగాల సమాచారం గురించి ( ఎకె 47 , వి .ఎల్ పిస్టల్, గ్లోక్ 17, కార్బన్ , పంపు యాక్షన్ గన్, మల్టీ సెల్ లాంచర్, ఫెడరల్ గ్యాస్ గన్, ఇదే కాక విఐపి బందోబస్తు ఉన్న సమయంలో తనిఖీలు నిర్వహించే ప్రతి పరికరం గురించి, ప్రతి ఒక్క ఆయుధం గూర్చి సిబ్బంది విద్యార్దులకు తెలియజేశారుఅంతేకాకుండా కమ్యూనికేషన్ విభాగం వారు నిర్వహించే విధులు గూర్చి, క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ బృందాల ప్రదర్శనను విద్యార్థులు వీక్షించారు. ఈ కార్యక్రమానికి హాజరైన వారికి నేరుగా ఆ యొక్క పరికరాల పనితీరు స్వయంగా తెలుసుకునేలా వారి చేత వాటిని వినియోగింపచేశారు.పోలీస్ పెరేడ్ మైదానంలో జాగిలాల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం గొడవలు అల్లర్లు జరిగే సమయంలో టియర్ గ్యాస్ ను ఉపయోగించే పరికరాలను ఎస్పీ గారు స్వయంగా విద్యార్థులకు ప్రదర్శించారు. మల్టీ సెల్ లాంచర్ ద్వారా ఏ విధంగా ప్రయోగించేది చూపించారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ఎస్పీ సత్యనారాయణ గారు, డీఎస్పీలు ధర్మేంద్ర గారు, మాసూం భాష గారు, రమేష్ గారు, విజయ్ కుమార్ కుమార్ గారు, ఇన్స్పెక్టర్లు,సర్కిల్ ఇన్స్పెక్టర్ లు , రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు ఎస్సైలు ఆర్ ఎస్ ఐ లు సిబ్బంది విద్యాసంస్థల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం




కృష్ణాజిల్లా విస్సన్నపేట, అక్టోబరు 26 ప్రజాపాలన ప్రతినిధి: విస్సన్నపేటమండలం కొండ పర్వ సొసైటీ పరిధిలో రైతులకు స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాలను మంజూరు చేసినట్లు సొసైటీ అధ్యక్షులు గొట్టిపూ ళ్ల చంద్రశేఖర రావు అన్నారు. 77 లక్షల 70 వేల రూపాయల దీర్ఘకాలిక రుణాలు, 67 లక్షల 32 వేల రూపాయలు రైతు నేస్తం రుణాలు, 10 లక్షల 15 వేల స్వల్పకాలిక రుణాలు.. మొత్తం ఒక కోటి 65 లక్షల 55 వేల రూపాయల రుణాలను రైతులకు మంజూరు చేశామన్నారు. రైతుల సంక్షేమమే ముఖ్యమంత్రి జగన్ లక్ష్యమని ఆయన గుర్తు చేశారు .ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గాజుల శ్రీనివాసరావు, సర్పంచ్ రమేష్ బాబు ,సంఘ కార్యదర్శి జే చలపతిరావు, వివిధ సంఘాల సభ్యులు రైతులు పాల్గొన్నారు.

## చిన్నారుల నుంచి పెద్దలకు కరోనా

చెన్నై, అక్టోబరు 26 ప్రజాపాలన ప్రతినిధి: దేశంలో కరోనా సెకండ్ వేవ్ సృష్టించిన బీభత్సం అంతా ఇంతా కాదు. ఈ సమయంలో ఆక్సిజన్ సిలిండర్ల కొరత కారణంగా కోవిడ్ మరణాలు ఎక్కువగా నమోదయ్యాయి. అయితే ఆ తర్వాత కేంద్ర ప్రభుత్వం త్వరితగతిన ఆక్సిజన్ సిలిండర్లను యుద్ధ విమానాల ద్వారా అన్ని రాష్ట్రాలకు పంపిణీ చేయడంతో కోవిడ్ మరణాలు క్రమంగా తగ్గుముఖం పట్టాయి. అదే సమయంలో ప్రజలంతా కోవిడ్ పై అవగాహన పెంచుకొని అప్రమత్తంగా ఉండటంతో అన్ని రాష్ట్రాల్లోనూ కరోనా కట్టడిలోకి వచ్చింది.అయితే భారత్ కు కరోనా థర్డ్ వేవ్ పొంచి ఉందనే వార్తలు కొద్దిరోజులుగా బలంగా విన్పిస్తున్నాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ హెచ్చరికల నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నాయి. అలాగే కరోనా వ్యాక్సిన్ లు అందుబాటులోకి రావడంతో టీకాల పంపిణీ శరవేగంగా జరుగుతోంది. ఇటీవల దేశంలో వందకోట్ల డోసుల వ్యాక్సినేషన్ ప్రక్రియ పూర్తయింది. ప్రస్తుతం దేశంలో 18ఏళ్లు నిండిన ప్రతీఒక్కరికి ఉచితంగా కోవిడ్ టీకాలను వేస్తున్నారు.కరోనాపై అవగాహన ఉన్న ప్రజలంతా ఇప్పటికే రెండు డోసులు వ్యాక్సినేషన్ ను పూర్తి చేసుకున్నారు. అయితే కొంతమంది ఇంకా కోవిడ్ టీకాను వేసుకునేందుకు వెనుకంజ వేస్తున్నారు. దీంతో వంద శాతం వ్యాక్సినేషన్ ప్రక్రియ అనేది ఇబ్బందికరంగా మారుతోంది. దేశ వ్యాప్తంగా 60శాతం మంది ప్రజలకు వ్యాక్సినేషన్ పూర్తి చేస్తే థర్డ్ వేవ్ ముప్పును తగ్గించవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఇదే సమయంలో నవంబర్ నెల దాటితేగానీ భారత్ లో థర్డ్ వేవ్ ప్రమాదం పూర్తిగా తొలగిపోయింది? లేనిది చెప్పలేమని వారంటున్నారు.థర్డ్ వేవ్ కనుక వస్తే ఆ ప్రభావం చిన్నారులపై అధికంగా ఉంటుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. అయితే చిన్నారుల్లో రోగనిరోధక శక్తి ఎక్కువగా ఉండటంతో వారికి పెద్దగా ప్రమాదం ఏమి ఉందని వారంటున్నారు. కానీ వీరి నుంచి పెద్దలకు సోకే ప్రమాదం ఉంటుందని గుర్తుచేస్తున్నారు. యువత, చిన్నారులు అప్రమత్తంగా ఉండి పెద్దలను కాపాడుకోవాల్సి బాధ్యత ఉందనే అభిప్రాయాన్ని వారంతా వ్యక్తం చేస్తున్నారు.ముఖ్యంగా పాఠశాలలు, కళాశాలల్లో కరోనా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచిస్తున్నారు. తద్వారా పెద్దలను కాపాడుకునే అవకాశం ఉంటుందని చెబుతున్నారు. ప్రస్తుతం దేశంలో కరోనా కేసులు తగ్గుముఖం పట్టినప్పటికీ ఇంకా పూర్తిగా దూరం కాలేదు.

## వాళ్లిద్దరికి సయోధ్య కుదిరినట్టేనా..?



హైదరాబాద్, అక్టోబరు 26 ప్రజాపాలన ప్రతినిధి: వైఎస్ షర్మిల తెలంగాణలో కొత్త పార్టీ పెట్టారు. వైఎస్సార్ తెలంగాణ పార్టీగా దానికి నామకరణం చేశారు. ఇక అంతటితో ఊరుకోలేదు. పాదయాత్రతో జనంలోకి వెళుతున్నారు. అంతా బాగానే ఉంది. వైఎస్ షర్మిల విజయం సాధిస్తారా? లేదా? అన్నది పక్కన పెడితే ఒకటి కేసీఆర్ వ్యతిరేక ఓట్లు చీలుస్తారన్న వాదన ఒకటుంది. అదే సమయంలో జగన్ కు ఇష్టంలేకుండా తెలంగాణలో పార్టీ పెట్టారన్న చర్చ కూడా జరుగుతుంది.ఈ నేపథ్యంలో గత కొన్నాళ్లుగా వైఎస్ షర్మిలకు, వైఎస్ జగన్ కు మధ్య మాటల్లేవ్. వైఎస్ వర్ధంతి సందర్భంగా ఇడుపుల పాయలో జరిగిన ప్రార్థనల్లోనూ వారు మాట్లాడుకోవడం చర్చనీయాంశమైంది. వైసీపీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి తమకు షర్మిల పార్టీతో సంబంధం లేదని చెప్పారు. అంతేకాదు తాము తెలంగాణలో వైసీపీ కార్యక్రమాలను నిలిపివేస్తున్నట్లు కూడా ఆయన ప్రకటించారు.ఇక వైఎస్ విజయమ్మ తన కుమార్తె షర్మిల పార్టీకి మద్దతిస్తున్నారు. ఆమె ఏపీలో వైసీపీ గౌరవాధ్యక్షురాలిగా కూడా ఉన్నారు. ఇది కూడా విమర్శలకు తావిస్తుంది. అయితే జగన్ కు ఇష్టం లేకుండానే షర్మిల పార్టీ పెట్టారని, జగన్ నుంచి షర్మిలకు ఎటువంటి సహకారం ఉండదని అందరూ భావించారు. కానీ ఊహించని విధంగా షర్మిల పాదయాత్రకు బాబాయి వైవీ సుబ్బారెడ్డి రావడం ఇటు తెలంగాణ, అటు ఏపీలోనూ చర్చనీయాంశమైంది.జగన్ అనుమతి లేకుండా వైవీ సుబ్బారెడ్డి షర్మిల పాదయాత్రకు వచ్చే అవకాశాలు అయితే ఎంత మాత్రం లేదు. జగన్ అనుమతితోనే ఆయన వచ్చి షర్మిలను పలకరించి వెళ్లి ఉండాలి. కేవలం పలకరింపులు మాత్రమేనా? తమ మద్దతు పూర్తిగా ఉంటుందని చెప్పి వెళ్లారా? అన్నది చర్చనీయాంశమైంది. జగన్ కు ఇష్టం లేకుండా పార్టీలో ఎవరూ ఏపనీ చేయరు. షర్మిలమ్మకు మద్దతు తెలపాలని ఉన్నా ఇన్నాళ్లు అనేక మంది నేతలు మౌనంగా ఉన్నారు. ఇప్పుడు వైవీ సుబ్బారెడ్డి వచ్చి షర్మిలను కలసి వెళ్లడంతో కొంత అన్నా చెల్లెళ్ల మధ్య దూరం తగ్గినట్లేనని అంటున్నారు.

## జన నేతకు ఘన నివాళులు



కృష్ణాజిల్లా విస్సన్నపేట, అక్టోబరు 26 ప్రజాపాలన ప్రతినిధి: జననేత, టిడిపి సీనియర్ నాయకులు, కలగర సొసైటీ మాజీ అధ్యక్షులు తుమ్మలపల్లి రాంబాబు ప్రధమ వర్ధంతి విసన్నపేట లో జరిగింది . నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ శావల దేవదత్,రాంబాబు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన మృతి పార్టీకి తీరని లోటన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులునెక్కలపు వెంకటేశ్వరరావు (బద్దె)మాజీ ఎంపీపీ మాగంటి కృష్ణ మోహన్ (చిట్టిబాబు) సుబ్రహ్మణ్యేశ్వరరావుమండల, పట్టణ, అధ్యక్షులు మట్ట వేణుగోపాల్, ఆకుల రాధాకృష్ణ, మహిళా నాయకురాలు నాదెళ్ల నాగమణి ,సాంబారు నాగలక్ష్మి, రాంబాబు కుమారులు తుమ్మలపల్లి సునీల్ ,తుమ్మలపల్లి అనిల్, బెజవాడ నాని ,దమ్మాలపాటి సాంబశివరావు, నాదెళ్ల సత్యం, పల్లె పామ్ రాంబాబు, స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన నరేషే పురుగు మందు తాగి ఆత్మహత్య యత్నం



కృష్ణాజిల్లా నందిగామ,అక్టోబరు 26 ప్రజాపాలన ప్రతినిధి: పోలీసులు వేధిస్తున్నారని ఆవేదన తో పురుగు మందు తాగిన నరేషే నందిగామ ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపుఅక్రమంగా ఇసుక తరలించకపోయిన ఇసుక తరలిస్తున్నారని బైండవర్ కేసు నమోదు చేస్తానని ఎ యస్ ఐ కృష్ణారావు వేధిస్తున్నారని ఆవేదన..తరుచుగా పోలీసులు ఫోన్ చేసి వేధిస్తున్నారని ఆవేదన తో పురుగు మందు తాగిన నరేషే.

## పక్కరాష్ట్రం మద్యం పట్టివేత: ఎస్సై దుర్గాప్రసాద్



కృష్ణాజిల్లా తిరువూరు, అక్టోబరు 26 ప్రజాపాలన ప్రతినిధి: తిరువూరు మండలం వావిలాల వద్ద వాహన తనిఖీలలో తెలంగాణా నుండి అక్రమంగా మద్యమును తరలిస్తున ఒకవ్యక్తిని అదుపులో కి తీసుకుని వాని వద్ద 12 మద్యం సీసాలను, ఒక మోటార్ వెహికల్ ను సీజ్ చేసిన తిరువూరు ఎస్సై దుర్గాప్రసాద్ పక్క రాష్ట్రాల నుండి ఎవరైనా అక్రమ వ్యాపారం చేయాలని చూస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవటమే కాకుండా బైండోవర్ కేసులు నమోదు చేస్తామని ఎవరూ కూడా అక్రమ రవాణా కు పాల్పడవద్దని తిరువూరు ఎస్ ఐ దుర్గాప్రసాద్ హెచ్చరించారు

# కరోనా థర్డ్ వేవ్





చైనాలోని అనేక ప్రాంతాల్లో, డెల్టా వేరియంట్కు చెందిన కరోనా వైరస్ వ్యాప్తి నిరంతరం పెరుగుతోంది. చైనా వాయువ్య ప్రాంతంలోని ఇన్నర్ మంగోలియాలోని ఐజిన్ కౌంటీలో పూర్తి లాక్ డౌన్ విధించారు. సోమవారం నుండి ప్రజలను ఇళ్లలోనే ఉండాలని ప్రభుత్వం కోరింది. ఐజిన్ జనాభా 35,700. వారు కోవిడ్ ఆంక్షలను ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు. ప్రస్తుతం, ఏజిన్ కరోనా హాట్స్పాట్గా ఉంది. గత వారం ఇక్కడ 150 మందికి పైగా కొత్త సోకినవారిని కనుగొన్నారు.చైనా జాతీయ ఆరోగ్య కమిషన్ సుమారు ఒక వారంలో, కోవిడ్ సంక్రమణ 11 రాష్ట్రాలకు వ్యాపించిందని హెచ్చరించింది. ఇలాంటి పరిస్థితుల్లో రానున్న రోజుల్లో పరిస్థితి మరింత దిగజారనుంది. ఈ హెచ్చరిక తరువాత, ఏజిన్లో లాక్డౌన్ప్రకటించారు. చైనాలో సోమవారం 38 కరోనా కేసులు వెలుగులోకి వచ్చాయి. వాటిలో సగం ఇన్నర్ మంగోలియా నుండి వచ్చాయి.కరోనా వ్యాప్తి పెరుగుతున్న నేపథ్యంలో చైనా రాజధాని బీజింగ్ లో ఆంక్షలు తీవ్రతరం చేశారు. ఇప్పటికే బీజింగ్ లో కరోనా పాజిటివ్ కేసులు 12కి పెరిగాయి. దీంతో దేశంలోని కరోనా ఇన్ఫెక్షన్ కొనసాగుతున్న ప్రాంతాల్లో, అక్కడి ప్రజలు బీజింగ్కు రావాలంటే కొన్ని షరతులు పాటించాలని సూచించింది. కోవిడ్ పరీక్ష నివేదికను చూపించినప్పుడే వారికి రాజధానిలో ప్రవేశం లభిస్తుంది. ఈ నివేదిక 2 రోజుల కంటే పాతదిగా ఉండకూడదు. అలాగే, వారి ఆరోగ్యాన్ని 2 వారాల పాటు పర్యవేక్షిస్తారు. పెరుగుతున్న ఇన్ఫెక్షన్ దృష్ట్యా, అధికారులు బీజింగ్లో దర్యాప్తును పెంచడం అదేవిధంగా హోటల్లో బుకింగ్ను నిషేధించడం వంటి చర్యలు తీసుకున్నారు.బీజింగ్, ఇన్నర్ మంగోలియా, గాన్సు, నింగ్జియా మరియు గుయిజౌలలో కోవిడ్ ఇన్ఫెక్షన్ పెరుగుదలఉంది. ఈ రాష్ట్రాలలో దేశంలోని ఇతర ప్రాంతాల నుండి ప్రయాణాన్ని నిషేధించారు. దీనితో పాటు, రైళ్ల రాకపోకలను కూడా నిషేధించారు. పెరుగుతున్న సంక్రమణ దృష్ట్యా, పరిపాలన చాలా అప్రమత్తంగా ఉంది. వీలైనంత త్వరగా ఇన్ఫెక్షన్ పెరగకుండా నిరోధించడమే ప్రభుత్వ ప్రయత్నం.సంక్రమణ కేసులు పెరగడం వెనుక కారణం షాంఘైలో నివసిస్తున్న ఒక వృద్ధ జంట, జియాన్తో సహా అనేక నగరాలకు వెళ్లి కోవిడ్ -19 తో బాధపడుతున్నట్లు గుర్తించారు. దీని తరువాత, ఆ జంటతో పరిచయమైన వ్యక్తులను గుర్తించడానికి అధికారులు పని ప్రారంభించారు. మూడు రోజుల్లో అతనితో సన్నిహితంగా ఉన్న వందలాది మంది వ్యక్తులను కనుగొనగా, వారితో ప్రయాణించిన 5 మందికి కూడా తరువాత వ్యాధి సోకినట్లు తేలింది.మరో వైపు రష్యాలో కరోనా కేసులు, మరణాలు అగడం లేదు.. గడిచిన 24గంటల్లో అక్కడ.. 39,930 కొత్త కేసులు నమోదు కాగా 1069మంది మరణించారు. ఆ దేశంలో కరోనా మొదలైనప్పటి నుంచి ఇన్ని కేసులు రావడం ఇదే అత్యధికం కావడం గమనార్హం. ఇటీవల1075 మంది ఒక్కరోజులో ప్రాణాలు కోల్పోయారు. తాజా కేసులతో కలిపి రష్యాలో ఇప్పటివరకు కరోనా కేసుల సంఖ్య 8.2మిలియన్లకు చేరగా, 2,31,669మంది ప్రాణాలను కోల్పోయారు. ఇక అత్యధిక మరణాలు సంభవించిన దేశాలలో ఐదో స్థానంలో రష్యా ఉంది. వ్యాక్సినేషన్ రేటు తక్కువగా ఉండటం, తగిన జాగ్రత్తలు తీసుకోకపోవడమే దీనికి కారణమని నిపుణులు అంటున్నారు.అటు దేశంలో కరోనాని అదుపు చేసేందుకు ఆ దేశ అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఇటీవల కీలక నిర్ణయం తీసుకున్నారు. వారం రోజుల పాటు వేతనంతో కూడిన సెలవులు ఇవ్వాలని నిర్ణయించారు. దీనితో ఈ నెల 30 నుంచి నవంబర్ 7వరకు సెలవులు ప్రకటించారు. గురువారం నుంచి ప్రారంభించే యోచనలో ఉన్నారు. పాఠశాలలు, జిమ్లు, ఎంటర్టైన్మెంట్ వేదికలతో పాటు అనేక స్టోర్లను 11 రోజుల పాటు మూసివేయనున్నారు. రెస్టారెంట్లు, కేఫ్లకు మాత్రం డెలివరీలకు మాత్రమే అనుమతించనున్నారు. ఫుడ్ స్టోర్లు, ఫార్మసీలు మాత్రం తెరిచిఉంచేందుకు అనుమతించనున్నారు

## ఎయిడెడ్ స్కూళ్లను మూసివేయవద్దు: పవన్ కల్యాణ్

అమరావతి: రాష్ట్రంలోని ఎయిడెడ్ స్కూళ్లు, కాలేజీలను మూసివేయవద్దని ప్రభుత్వాన్ని ట్విట్టర్లో జనసేన అధినేత పవన్ కల్యాణ్ కోరారు. బెల్టులు, బూట్లు, అమ్మవడి మాకొద్దు.. తమ స్కూల్ తమకు కావాలని విద్యార్థులు కోరుతున్నారన్నారు. సీఎం డౌన్ డౌన్ అంటూ నిన్న విశాఖ జ్ఞానాపురం దగ్గర విద్యార్థులు, తల్లిదండ్రులు నినాదాలు చేసారని పవన్ ట్వీట్ చేసారు. ప్రభుత్వ ఎయిడెడ్ స్కూళ్లు, కాలేజీల మూసివేతకు అధికార వైసీపీ నిర్ణయంతో ఈ సమస్య ఏర్పడిందని పవన్ ట్వీట్ చేసారు.

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపీడీవో వెంకటరమణ



కృష్ణా జిల్లా విస్సన్నపేట అక్టోబరు 26 ప్రజాపాలన ప్రతినిధి: విస్సన్నపేట మండలం తెల్ల దేవరపల్లి గ్రామంలో ఎంపీడీవో ఎన్ వెంకటరమణ ఉపాధి హామీ పనులను, సచివాలయాల ను కరోణ వ్యాక్సినేషన్ సెంటర్లను పరిశీలించారు.

## ఐస్ క్రీమ్ బ్యూటీ
# ఐస్ చేస్తోందిగా!



విజయవాడ బ్యూటీ తేజస్వీ మదివాడ రాంగోపాల్ వర్మ తెరకెక్కించిన ఐస్ క్రీమ్ చిత్రంతో వెలుగులోకి వచ్చిన సంగతి తెలిసిందే. ఆతర్వాత అగ్ర హీరోల చిత్రాల్లోనూ క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా నటించి ఫేమస్ అయింది. అయితే నటిగా కెరీర్ ఇంకా సంతృప్తికరంగా సాగేలదు. అమ్మడు ఆశించి పాత్రలు దక్కడం లేదు. ఈ నేపథ్యంలో బిగ్ బాస్ సీజన్ లో చాన్స్ అందుకుని మరింతగా తనని తాను ఫోకస్ చేసుకునే ప్రయత్నం చేసింది. ఏకంగా 42 రోజుల పాటు బిగ్ బాస్ తో ప్రేక్షకుల్ని మెప్పించి కొంత వరకూ సక్సెస్ అయింది. ఆ రకంగా అమ్మడికి కాస్త పేరొచ్చింది. అయినా ప్రొఫెషనల్ కెరీర్ పరంగా ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు.ఓ వెబ్ సిరీస్ లో నూ నటించింది. కానీ ఆదిశగా కూడా బిజీ కాలేకపోయింది. చిన్న స్థాయి ఆర్టిస్టులు కరోనా కారణంగా బాగా ఇబ్బంది పడుతున్నారని తెలుస్తోంది. తేజస్వీ ఈ మధ్య కాలంలో ఎక్కడా కనిపించలేదు. సోషల్ మీడియాలో యాక్టివ్ నెస్ కూడా తగ్గింది . ఈ నేపథ్యంలో చాలా రోజులకి బ్యూటీ సోషల్ మీడియాలో ఇలా యాక్టివ్ అయిది. గతంలో ఎప్పటికప్పుడు ఇన్ స్టా ఫాలోవర్స్ ని హీటెక్కిస్తూ మంటలు రేపేది. తాజాగా మరోసారి గెట్ రెడీ అంటూ బరిలోకి దిగింది. ఇప్పటికే తన లో బోల్డ్ యాంగిల్ ని ఎలివేట్ చేసిన అమ్మడు మరోసారి కొత్త ఫోటో షూట్ తో కాకలు రేపుతోంది. బాడీకాన్ డ్రెస్ లో ఓం ఫ్యాక్టర్ తో తేజస్వీ మతులు చెడగొడుతుంది. పూర్తిగా స్కిన్ టైట్ లో మంటలు రేపుతోంది. రింగుల జుత్తు కేశాలంకరణలో కొత్త స్టైల్ లో కనిపిస్తోంది. ప్రస్తుతం ఈ ఫోటో ఇన్ స్టాలో వైరల్ గా మారింది. తేజస్వీ ఫాలోవర్స్ హాట్ కామెంట్లతో ఎటాక్ చేస్తున్నారు. ఐస్ క్రీమ్ బ్యూటీ ఐస్ చేస్తుదంటూ ఓ నెటిజనుడు కామెంట్ చేసాడు.



## కృష్ణవంశీ కోసం మెగా వాయిస్ ఇచ్చిన మెగాస్టార్.!

టాలీవుడ్ రిమార్కబుల్ టాలెంటెడ్ ఫిల్మ్ మేకర్స్ లో దర్శకుడు కృష్ణ వంశీ కూడా ఒకరు. తనదైన సినిమాలతో టాలీవుడ్ లో ముద్ర వేసిన కృష్ణ వంశీ ప్రస్తుతం తన "రంగ మార్తాండ" సినిమాతో బిజీగా ఉన్నారు. పలువురు సినీ కీలక నటీనటులతో తెరకెక్కిస్తున్న ఈ సినిమాపై దర్శకుడు కృష్ణ వంశీ ఇప్పుడు ఆసక్తికర బిగ్ అప్డేట్ ని అందించారు.ఈ చిత్రానికి గాను టాలీవుడ్ లెజెండరీ హీరో మెగాస్టార్ చిరంజీవి తన వాయిస్ ఓవర్ ని అందిస్తుండగా ఈ విషయాన్నే తెలుపుతూ "తన మెగా వాయిస్ అందిస్తున్నందుకు అన్నయ్య చిరంజీవి థాంక్స్ చెబుతున్నాని" కృష్ణ వంశీ తెలిపారు. ఇక ఈ చిత్రంలో ప్రకాష్ రాజ్, కృష్ణవంశీ సతీమణి రమ్య కృష్ణ కీలక పాత్రల్లో నటిస్తుండగా గ్లామరస్ యాంకర్ అనసూయ భరద్వాజ్ మరియు నటి శివాత్మిక రాజశేఖర్, రాహుల్ సిప్లిగంజ్ లు కూడా కీ రోల్స్ చేస్తున్నారు.

## ఐకాన్‌కి మళ్లీ బ్రేకులు వేయక తప్పదా?





స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్ కథానాయకుడిగా వేణు శ్రీరామ్ దర్శకత్వంలో ఐకాన్ చిత్రం ఈపాటికే సెట్స్ కెళ్లాల్సిన సంగతి తెలిసిందే. అధికారికంగా ప్రకటనా ఇచ్చినా ఇప్పటివరకూ సెట్స్ కు వెళ్లలేదు. వాస్తవానికి పుష్ప కంటే ముందే ఐకాన్ ప్రారంభం కావాలి. కానీ సుకుమార్ పుష్ప కథతో ఎంటర్ అవ్వడంతో బన్నీ ఐకాన్ ని తాత్కాలికంగా పక్కనబెట్టేసాడు. పుష్ప పాన్ ఇండియా చిత్రం కావడంతో ఐకాన్ ని తాత్కాలికంగా హైడ్ చేశారు. ఇటీవలే పుష్ప ది రైజింగ్ కూడా పూర్తవ్వడంతో మళ్లీ ఐకాన్ తెరపైకి వచ్చింది. వచ్చే ఏడాది ఆరంభంలో ఐకాన్ ప్రారంభం అవుతుందని మీడియా కథనాలు వైరల్ అయ్యాయి.ఇప్పటికే కమిట్ అయిన ప్రాజెక్ట్ కాబట్టి ఆ చిత్రం పక్కాగా లాంచ్ అవ్వడం ఖాయంగా కనిపించింది. అయితే మళ్లీ ఐకాన్ కి అడ్డంకులు ఏర్పడినట్లు ఇన్ సైడ్ టాక్ వినిపిస్తోంది. ఇటీవల మళ్లీ బోయపాటి శ్రీను పేరు తరుచూ వినిపిస్తోన్న సంగతి తెలిసిందే. బన్నీహీరోగా బోయపాటి దర్శకత్వంలో అల్లు అరవింద్ నిర్మాతగా మరో చిత్రం ప్రారంభమవుతుందని మీడియా కథనాలు వేడెక్కిస్తున్నాయి. అరవింద్ కూడా నేరుగా ఓ వేదికపైనే బోయపాటి తో సినిమా చేస్తున్నట్లు ప్రకటించడం ఈ ప్రచారానికి ఊతంగా మారింది. అలాగే బన్నీ బోయపాటి వినిపించిన స్క్రిప్ట్ ని లాక్ చేసినట్లు ప్రచారం సాగుతోంది. పుష్ప నుంచి బన్నీ ఫ్రీ అవ్వగానే ఈకాంబినేషన్ లో చిత్రం ప్రారంభం కావడం ఖాయమని వినిపిస్తోంది.మరి అదే గనుక నిజమైతే మళ్లీ వేణు శ్రీరామ్ కి నిరాశ తప్పదు. మరి బన్నీ ఐకాన్ ని ఇంతగా అశ్రద్ధ ఎందుకు చేస్తున్నట్లు? అన్న ప్రశ్న మీడియాలో రెయిజ్ అవుతోంది. సుకుమార్ ఎంట్రీతో అప్పుడు అలా జరిగితే.. ఇప్పుడు బోయపాటి ప్రవేశంతో మళ్లీ ఐకాన్ వెనక్కి వెళ్లిపోతుందా? అని ఫ్యాన్స్ సైతం ఆలోచనలో పడ్డారు. మరి ఈ సందిగ్ధతకు..ఈ ప్రచారాలకు తెర దించాలంటే అసలు విషయాన్ని బన్నీ మీడియా ముందు ఉంచాల్సిందే. ప్రస్తుతం బన్నీ పుష్ప షూటింగ్ లో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. ఐకాన్ పూర్తి చేసి పుష్ప ద్యూయాలజీలో పార్ట్ 2 ని కూడా బన్ని పూర్తి చేయాల్సి ఉంటుంది. వకీల్ సాబ్ లాంటి బ్లాక్ బస్టర్ సినిమా తీశాక కూడా వేణు శ్రీరామ్ కి ఎందుకనో కెరీర్ పరమైన డైలమా తప్పడం లేదని గుసగుస వినిపిస్తోంది.

## రాధేశ్యామ్ టార్గెట్ ఆ మూడు నగరాలే..!

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ కథానాయకుడిగా.. పూజా హెగ్డే హీరోయిన్ గా రాధాకృష్ణ కుమార్ దర్శకత్వంలో రాధేశ్యామ్ తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. భారీ కాన్వాస్ పై అత్యంత భారీ బడ్జెట్ తో ఈ మూవీని నిర్మిస్తున్నారు. ఇటీవలే చిత్రీకరణ ముగించికుని పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో నిమగ్నమైంది చిత్రబృందం. 1970-90 కాలం నాటి లవ్ స్టోరీతో సాగే పీరియాడిక్ చిత్రమిది. చిత్రీకరణ అంతా ఆ కాలానికి సంబంధించిన ప్రత్యేకమైన సెట్లలో సాగింది. అయితే ప్రధానంగా షూటింగ్ ఎక్కువ భాగం ఇటలీ..రోమ్..వెనీస్ వంటి అందమైన నగరాల్లో జరిగింది. ఇంకా ఇండియాలో షూట్ ని ప్రఖ్యాత దేవాలయాల్లో..నాటి హెరిటేజ్ కల్చర్ ని స్ఫురించే అనవాళ్ల మధ్యనే జరిపారు.వింటేజ్ బ్యాక్ డ్రాప్ లో తెరకెక్కించిన లవ్ స్టోరీ కావడంతో యూనిట్ ఆ నగరాల్ని.. ప్రదేశాల్ని టార్గెట్ గా చేసి చిత్రీకరణ జరిపినట్లు తెలుస్తోంది. అలాగే భారీ యాక్షన్ సన్నివేశాలు సినిమాలో ప్రత్యేక ఆకర్షణ గా నిలుస్తాయని యూనిట్ రివీల్ చేసిన సంగతి తెలిసిందే. అసలు ఇంతకీ ఇటలీ..రోమ్ లాంటి నగరాల్ని ప్రత్యేకంగా ఎందుకు? టార్గెట్ చేసినట్లు అంటే ఆసక్తికర సంగతులే తెలుస్తున్నాయి. ఇటలీ..రోమ్ వంటి నగరాల్లో ఇప్పటికే 1970-90 కాలం నాటి అనవాళ్లు ఉన్నాయి. చరిత్ర పుట్టల్లోకి వెళ్తే ఆ నగరాల గొప్పతనం ఎంతో ఉంది. సహజంగానే అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీ నడుమ విదేశీయులు చరిత్ర ఆనవాళ్లను కప్పిపుచ్చడానికి ఎంత మాత్రం ఇష్టపడరు.ఆయా ప్రదేశాల్ని టూరిస్ట్ ప్లేస్ లుగా.. మ్యూజియమ్ లు గా మార్చడానికి ప్రయత్నిస్తారు తప్ప..ప్రసిద్ధ కట్టడాల్ని కూలదోయడానికి ఎంత మాత్రం ఇష్టపడరు. అలాంటి గొప్పదనం ఇటలీ..రోమ్.. వెనీస్ నగరాల్లో ఇప్పటికీ కనిపిస్తుంది. అందుకే ఆ నగరాల్ని ఇప్పటికీ సుందర నగరాలుగా పిలుచుకుంటారు. అనాదిగా వస్తోన్న సంస్కృతి ఇప్పటికీ కొన్నిచోట్ల ప్రపంచ నగరాల్లో అంతరించిపోయినా ఇటలీలో వాడుకలోనే ఉంది. ఈ నేపథ్యంలో దర్శకుడు రాధాకృష్ణ ఇటలీ నేపథ్యంలో ఎక్కువ భాగం షూటింగ్ చేసినట్లు తెలుస్తోంది. అవసరం అనుకున్న చోట సెట్లు నిర్మించినట్లు తెలుస్తోంది.ఇటలీ అందాల్ని సాధారణ కెమెరాలో బంధీ చేస్తేనే ఎంతో అద్భుతంగా కనిపిస్తాయి. అలాంటిది దాదాపు 400 కోట్ల బడ్జెట్ తో పూర్తిగా ఇటలీ నేపథ్యాన్నే ఎంచుకున్నారంటే? అక్కడి అందాల్ని ఇంకెంత రమణీయతతో చూపిస్తారో చెప్పాల్సిన పనిలేదు. ఈ సినిమా రిలీజ్ కోసం వరల్డ్ వైడ్ ప్రభాస్ ఫ్యాన్స్ ఎంతో ఎగ్జయిటింగ్ గా ఎదురుచూస్తున్న సంగతి తెలిసిందే. యూవీ క్రియేషన్స్- టీ సిరీస్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. జనవరి 14న సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది.

## 'ఆదిపురుష్' షూటింగ్ లాస్ట్ అప్డేట్




ప్రభాస్ హీరోగా బాలీవుడ్ స్టార్ డైరెక్టర్ ఓమ్ రౌత్ దర్శకత్వంలో రూపొందుతున్న సినిమా ఆదిపురుష్. బాలీవుడ్ లో ప్రభాస్ చేస్తున్న మొదటి డైరెక్ట్ సినిమా ఇది. రామాయణ ఇతివృత్తం నేపథ్యంలో రూపొందుతున్న ఈ సినిమా పై అంచనాలు ఆకాశాన్ని తాకేలా ఉన్నాయి. అంచనాలకు తగ్గట్లుగా ఈ సినిమాను భారీ బడ్జెట్ తో హాలీవుడ్ రేంజ్ టెక్నాలజీని ఉపయోగించి తెరకెక్కిస్తున్నట్లుగా సమాచారం అందుతోంది. ఇప్పటి వరకు రామాయణంను ఎన్నో సార్లు చూడటం జరిగింది. కాని ఈ రామాయణం మాత్రం చాలా స్పెషల్ గా ఓమ్ రౌత్ తెరకెక్కిస్తున్నాడు అంటున్నారు. ప్రభాస్ ను రాముడిగా చూపించబోతున్నట్లుగా ఇప్పటికే అధికారికంగా ప్రకటించారు కాని పోస్టర్ ను లేదా కనీసం లుక్ ను కూడా రివీల్ చేయలేదు. అసలు ప్రభాస్ రెగ్యులర్ రాముడి లుక్ లో భాణం పట్టుకుని నీల వర్ణంలో ఉంటాడా అంటూ ఆసక్తిగా చర్చించుకుంటున్నారు.సినిమా చిత్రీకరణ ముగింపు దశకు చేరుకుంది. ఇప్పటికే ప్రధాన పాత్రలో నటిస్తున్న సైఫ్ అలీ ఖాన్ మరియు హీరోయిన్ గా నటిస్తున్న కృతి శెట్టి లు షూటింగ్ ను ముగించేశారు. ఇక మిగిలి ఉన్నది ప్రభాస్ సోలో పార్ట్. అందుకు సంబంధించిన షూటింగ్ నేటి నుండి జరుగుతోంది. వారం నుండి పది రోజుల్లోనే ఈ షెడ్యూల్ ను కూడా పూర్తి చేస్తారని తెలుస్తోంది. ఈ షెడ్యూల్ తో సినిమా చిత్రీకరణ నూరు శాతం ముగిసినట్లు అవుతుంది అంటూ యూనిట్ సభ్యులు చెబుతున్నారు. సైఫ్ అలీ ఖాన్ మరియు ప్రభాస్ ల మధ్య జరిగే పోరాట సన్నివేశాలు సినిమాకు హైలైట్ గా నిలుస్తాయని అంటున్నారు. ఇప్పటికే వాటిని చిత్రీకరించారు. సినిమా 60 శాతంకు పైగా వీఎఫ్ఎక్స్ తోనే క్రియేట్ చేస్తున్నారట. ఇండియాస్ బిగ్గెస్ట్ మోషన్ గ్రాఫిక్స్ మూవీగా ఆదిపురుష్ నిలుస్తుందని అంటున్నారు.సినిమా షూటింగ్ పూర్తిగా గ్రీన్ మ్యాట్ పై చేశారు. కనుక షూటింగ్ ఇంత త్వరగా పూర్తి అవ్వబోతుంది. కాని ఈ సినిమా కోసం గ్రాఫిక్స్ వర్క్ కు ఎక్కువ సమయం పడుతోంది. ఏడాది క్రితమే ఈ సినిమా మోషన్ గ్రాఫిక్స్ వర్క్ ప్రారంభం అయ్యింది. షూటింగ్ తో పాటు వీఎఫ్ఎక్స్ వర్క్ కూడా సమాంతరంగా జరుగుతూ వచ్చింది. జూన్ జులై వరకు వీఎఫ్ఎక్స్ వర్క్ కూడా పూర్తి చేసి వచ్చే ఏడాది ఆగస్టులో సినిమాను ప్రపంచ వ్యాప్తంగా పలు భాషల్లో విడుదల చేయబోతున్నారు. ఈ సినిమా తర్వాత ప్రభాస్ పాన్ ఇండియా ను దాటి గ్లోబల్ స్టార్ అవ్వడం ఖాయం అంటూ అభిమానులు మరియు ఇండస్ట్రీ వర్గాల వారు ఇంకా ఆయన సన్నిహితులు నమ్మకంగా ఉన్నారు. ఆదిపురుష్ సినిమా ఇండియన్ సినీ చరిత్రలో నిలిచి పోయే సినిమా గా ఉంటుందని అంటున్నారు

## డిసెంబర్ 17 .. చిరు వర్సెస్ బాలయ్య వార్..?



టాలీవుడ్ అగ్ర హీరోల చిత్రాల రిలీజ్ తేదీలపై సరైన క్లారిటీ దొరకడం లేదు. జనవరిలో ఇద్దరు స్టార్ హీరోల పాన్ ఇండియా చిత్రాలు రిలీజ్ కు ఉండటంతో సంక్రాంతి సీజన్ ని మరికొంత మంది బిగ్ స్టార్స్ మిస్ అవ్వాల్సి వస్తోంది. ఆ తర్వాత రిలీజ్ చేద్దామనే ధీమా ఉన్నా? క్లారిటీ లోపిస్తుంది. ఈనేపథ్యంలో మరోసారి ఆ చిత్రాలు జనవరి కంటే ముందుకు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. బాలకృష్ణ కథానాయకుడిగా నటిస్తున్న అఖండ చిత్రం షూటింగ్ పూర్తిచేసుకుని..పోస్ట్ ప్రొడక్షన్ లో ఉన్న సంగతి తెలిసిందే. మేకర్స్ ఈ చిత్రాన్ని ఎప్పుడు రిలీజ్ చేస్తారు? అన్న దానిపై ఇంకా అధికారికంగా ఎలాంటి ప్రకటన ఇవ్వలేదు.మరోవైపు మెగాస్టార్ చిరంజీవి నటిస్తోన్న ఆచార్య కూడా షూటింగ్ పూర్తిచేసుకుని నిర్మాణానంతర పనుల్లోనే నిమగ్నమైంది. ముందుగా ఈచిత్రం జనవరిలో రిలీజ్ అనుకున్నారు. కానీ పాన్ ఇండియా చిత్రాలు ఉండటంతో వెనక్కి తగ్గింది. అటుపై ఫ్రిబవరిలో రిలీజ్ అవుతుందని ప్రచారం తెరపైకి వచ్చింది. కానీ అది కూడా ఖరారు కాలేదు. ఈ నేపథ్యంలో చిరంజీవి..బాలయ్య డిసెంబర్ 17 వతేదీని లాక్ చేసే అవకాశం ఉన్నట్లు కొత్త ప్రచారం తెరపైకి వస్తోంది. అయితే ఆ తేదీని ఇప్పటికే స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్ లాక్ చేసినట్లు తెలుస్తోంది. ఆయన కథానాయకుడిగా నటిస్తోన్న పుష్ప ది నరైజింగ్ ని ఆ తేదీలో రిలీజ్ చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.ఇది పాన్ ఇండియా కేటగిరీలో రిలీజ్ అవుతున్న చిత్రం. అయతే ఇక్కడే పుష్ప మరోసారి గందరగోళంలో పడే అవకాశం కనిపిస్తోంది. కేవలం ఇండియాలోనే 200కోట్ల వసూళ్ల లక్ష్యంతో బాక్సాఫీస్ ముందుకు రాబోతుంది. అంటే అన్ని రాష్ట్రాల్లో థియేటర్లను అన్ కండీషన్లగా ఓపెన్ చేయాల్సి ఉంటుంది. కానీ ప్రస్తుతం కొన్ని చోట్ల కోవిడ్ నిబంధనలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో డిసెంబర్ 17నాటికి ఆ పరిస్థితులు తొలగిపోతాయా? అన్నదే సందేహం. అలా కాకుండా పుష్ప రిలీజ్ కు వస్తే ప్రతికూల పరిస్థితులు తప్పవనే ప్రచారం సాగుతోంది. ఈ నేపథ్యంలో పుష్ప రిలీజ్ వాయిదా పడితే గనుక చిరు..బాలయ్య లు ముందుకు వచ్చేయడం పక్కా అని సమాచారం.

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printing at : Unyted Publications, From H.no: #5+-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com